ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
2.7.2025 మంగళవారం Wednesday
సంపుటి (volume): 1 సంచిక (Issue): 31
పేజీలు : 16 Pages : 16
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## ఇంద్రజాలికుడు పట్టాభిరామ్ మృతి

- గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి

02



# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

వైద్య ఖర్చులను పరిశ్రమ, ప్రభుత్వం భరిస్తాయి



- పాశమైలారం ప్రమాద స్థలిని పరిశీలించిన సీఎం
- తీవ్రంగా గాయపడ్డవారికి రూ.10 లక్షలు
- స్వల్పంగా గాయపడ్డవారికి రూ.5 లక్షలు

పాశమైలారం ఘటన మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తీవ్రంగా గాయపడి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడి, తిరిగి పనిచేసుకోగలిగే వారికి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చనిపోయిన వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, గురుకులాలో సీట్ల గురించి మాట్లాడాలని అధికారులకు సూచించామని చెప్పారు.

**నేటి సాక్షి, సంగారెడ్డి, జూలై 1:** పాశమైలారం బాధితులకు ప్రభుత్వం తరఫున వైద్యం అందించే బాధ్యత తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సిగాచి ఫ్యాక్టరీ ప్రమాదాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీ యాజమాన్యం, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళవారం మంత్రులు, అధికారులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్.. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఇన్ని ప్రాణాలను బలిగొన్న ప్రమాదం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫైర్, హైడ్రా, డిజాస్టర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనలో ఎలాంటి సహాయక చర్యలు తీసుకోవాలో ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఈ ఘటనలో అధికారిక సమాచారం ప్రకారం 36 మంది

మిగతా 2 లో

## తెలంగాణకు మరణశాసనం

- గోదావరి మిగులు జలాలపై ఏపీకి అనుకూలంగా నిర్ణయం
- రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కేసీఆర్ పూర్తిగా విఫలం
- కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

02



## ఉగ్రవాదులు అరెస్ట్

- ఉలిక్కిపడ్డ ఆంధ్రప్రదేశ్

02

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

- మంత్రి పొంగులేటి

03

# రూ.1.07 లక్షల కోట్లు

- ఉపాధి అవకాశాల కోసం కేటాయింపు
- దేశంలో కొత్త స్పోర్ట్స్ పాలసీ
- ప్రైవేటు పెట్టుబడులకు వడ్డీ లేని రుణాలు



న్యూఢిల్లీ, జులై 1(నేటి సాక్షి ): ప్రధాని మోడీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉపాధి అవకాశాల కోసం రూ.1.07 లక్షల కోట్లు కేటాయించారు. అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని ఫిక్స్ అయ్యారు. కొత్త స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం తెలిపారు. దేశ వ్యాప్తంగా క్రీడా మౌలికసదుపాయాలతో పాటు క్రీడాకారుల సమగ్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేశారు. రీసెర్చ్, డెవలప్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ స్కీంకు ఓకే అన్నారు. రూ.లక్షకోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రీసెర్చ్ రంగంలో ప్రైవేటు పెట్టుబడులకు పోత్సాహంతో పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్రంలోని పరమకుడి- రామనాథపురం జాతీయ రహదారికి రూ.1,853 నిధులు కేటాయించారు.

04

## తెలంగాణ రైజింగ్ దిశగా..

03

- సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ



## కూలేశ్వరంగా మారింది

- నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు

02

# ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి

- కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి
- స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం
- బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు

03





## కేసీఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

03

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



## మేడ్చల్ కంపెనీలో పేలుడు

నేటి సాక్షి : సంగారెడ్డి జిల్లా, పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఫార్మా కంపెనీలో సోమవారం భారీ పేలుగు ఘటన తరహాలోనే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మంగళవారం ప్రమాదం చోటుచేసుకుంది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కంపెనీ పేలుడు సంభవించింది. ఆల్కలాయిడ్ కంపెనీలో బాయిలర్ పేలి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.

04

## నగరంలో జోరువాన

ట్రాఫిక్ చిక్కుల్లో వాహనదారులు

వివరాలు 2వ పేజీలో



# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

మొదటి పేజీ తరువాయి

చనిపోయారని సీఎం రేవంత్ తెలిపారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143 మంది ఉన్నారని, 58 మంది వివరాలు అధికారుల దృష్టిలోకి వచ్చాయని, మిగతా వారు శిథిలాల కింద ఉన్నారా లేక భయంతో టచ్ లోకి రాలేదా అనేది స్పష్టంగా తెలియదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలన సిద్ధం చేస్తామని చెప్పారు. ఘటనలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని.. ప్రాథమిక సమాచారం తర్వాత ప్రమాదపై పూర్తి వివరాలు చెబుతామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలను భవిష్యత్ లో జరగకుండా ఉండేందుకు.. ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్ చెప్పారు.



# తెలంగాణకు మరణశాసనం

## గోదావరి మిగులు జలాలపై ఏపీకి అనుకూలంగా నిర్ణయం

## రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కేసీఆర్ పూర్తిగా విఫలం

## కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్

## మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**నేటి సాక్షి, హైదరాబాద్ :** తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి–బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ళకు తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉంది.. నీళ్లలో జరిగిన అన్యాయం పైనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమే.. తెలంగాణ హక్కులు కాపాడాలనేది మా ఆలోచన అన్నారు. అయితే, కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, కృష్ణా నదిలో 811 టీఎంసీలలో 299 టీఎంసీలు తెలంగాణకు చాలు అని కేసీఆర్ సంతకం చేసి వచ్చిండు అని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. అప్పుడు కూడా మేం అభ్యంతరం వ్యక్తం చేశాం.. పరివాహక ప్రాంతాన్ని బట్టి నీటి కేటాయింపులు చేయాలని మేం వాదించాం.. 2020లో కూడా 299 టీఎంసీలు చాలు అని చెప్పారు.. కేసీఆర్, హరీష్ రావులు నీటి కేటాయింపులు సాధించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కేంద్రానికి కూడా శాశ్వత పరిష్కారం ఇవ్వాలని ముందుకు రాలేదు.. కేసీఆర్ తన దాహం తీర్చుకోవడానికి.. కాళేశ్వరం పేరుతో అంచనాలు మార్చాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి షేప్ రావాలంటే.. ఇంకో 50 వేల కోట్లు కావాలి.. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు .. 7 వేల కోట్ల కరెంట్ బిల్లులు అయ్యాయి.. మరో 118 టీఎంసీల నీటిని సముద్రంలో కలిపారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్తున్న అబద్దాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమాభారతి దగ్గరకి వెళ్లి 3 వేల టీఎంసీల నీళ్ళు ఉన్నాయని కేసీఆర్ అన్నాడో అప్పుడే సమస్య మొదలైంది. చంద్రబాబు మేల్కొని.. తెలంగాణనీ ఇరకటంలోకి నెట్టిండు.. చంద్రబాబు వచ్చినా.. జగన్ వచ్చినా.. గోదావరి నీళ్లు తీసుకుపోతామన్నారు.. రోజా ఇంటికి వెళ్ళి.. గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. కేసీఆర్ వైఖరి.. మా ఇంటికి వస్తే ఏం తెస్తావు.. మీ ఇంటికి వస్తె ఏం ఇస్తావు అన్నట్టు ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వాదనలు పూర్తిగా అవాస్తమని అన్నారు. కాగా, ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్‌కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతర్రాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఏపీకి సూచించిందని అన్నారు.

# ప్రమాద వివరాలు తెలుసుకోండి

- ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి
- గతంలో ఇలా జరిగిందా ఆరా తీయండి
- ప్రమాదస్థలిని పరిశీలించి.. సీఎం సమీక్ష



**నేటి సాక్షి, సంగారెడ్డి:** పాశమైలారం ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవాలన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# పాశమైలారంలో 13 మృతదేహాల గుర్తింపు

## డీఎన్ఏ అనంతరం శవాల అప్పగింత

## మృతుల కుటుంబాలకు తక్షణం లక్ష అందచేత

**నేటి సాక్షి, పటాన్‌చెరు:** పాశమైలారం ఘటనలో మృతిచెందిన కార్మికుల కుటుంబీకులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించింది. ఈ ప్రమాదంలో 36 మంది మృతిచెందగా.. 13 మందిని గుర్తించారు. వారి మృతదేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రూ.లక్ష చొప్పున తక్షణ సాయాన్ని అందజేశారు. క్షతగాత్రులకు 50వేలు అందించారు. అయితే ఇది తాత్కాలిక తక్షణ సాయంగా ఇసెం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఇదిలావుంటే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువులోని ప్రభుత్వ ఆస్పత్రిలో మార్చురీలో హృదయవిదారక దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. పటాన్‌చెరువు సర్కారు దవాఖానలోని మార్చురీలో ఉన్న మృతదేహాలు చూసి కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఏ మృతదేహం ఎవరిదో తెలియక మార్చురీ దగ్గర కార్మికుల కుటుంబాలు ఎదురు చూసాయి. డీఎన్ఏ రిపోర్ట్ వచ్చిన తర్వాత వైద్య శాఖ అధికారులు మృతదేహాలను బంధువులకు అప్పగించారు. అయితే, ఇప్పటి వరకు పటాన్ చెరువు మార్చురీలో గుర్తించిన మృతదేహాలకు డాక్టర్లు పోస్టుమార్టం పూర్తి చేశారు .కాగా, పోస్టుమార్టం పూర్తి అయిన 11 మంది మృతదేహాలను కుటుంబ సభ్యులకు అధికారులు అప్పగించారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు నలుగురు ఉండగా తెలంగాణకు చెందిన వారు ఒకరు.. ఒరిస్సా కు చెందిన వారు ముగ్గురు, బీహార్ కు చెందిన వారు ఇద్దరు ఉన్నారు.

# ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

## గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి



**నేటి సాక్షి, హైదరాబాద్:** ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు. దాదాపు అర్ధ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజనంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం ఆయన అందుకున్నారు.

# 1995లో కోయంబత్తూరు పేలుళ్ల కేసు

## మారుపేర్లతో తప్పించుకున్న ఇద్దరు అరెస్ట్

**రాయచోటి,జులై 1 :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో తీవ్రవాద కార్యకలాపాలతో సంబంధం ఉన్న సోదరులను ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు అరెస్ట్ చేశారు. సిద్ధిఖీ, మహమ్మద్ అలీ అనే సోదరులు 1995లో కోయంబత్తూరు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్నారు. భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వాణీ రథయాత్ర సందర్భంగా కుట్ర చేసినట్లు వారిపై ఆరోపణలున్నాయి. 30 ఏళ్లుగా రాయచోటిలో మారుపేర్లతో సోదరులు చీరల వ్యాపారం చేస్తున్నట్లు ఐబీ గుర్తించింది. మంగళవారం రాయచోటి వచ్చిన చెన్నై ఐబీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. సిద్ధిఖీ, మహమ్మద్ అలీ ఇళ్లలో తీవ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన పుస్తకాలు, కొంత సామగ్రిని ఐబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.




# 45కు చేరిన మృతుల సంఖ్య

## క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమం

## కొనసాగుతున్న సహాయక చర్యలు

**నేటి సాక్షి, పటాన్‌చెరు:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ కంపెనీలో జరిగిన భారీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నది. రియాక్టర్ పేలుడుతో ఇప్పటివరకు 45 మంది మరణించారు. వివిధ దవాఖానల్లో మరో 31 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే మరణించినవారిలో ఎక్కువ మంది తమిళనాడు, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను గుర్తించగా, మరో 20 గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. సోమవారం జగన్మోహన్, రామ్‌సింగ్ రాజ్‌బర్, శశిభూషణ్ కుమార్ మృతిచెందినట్లు గుర్తించగా, తాజాగా మరో ఆరుగురి పేర్లను అధికారులు ప్రకటించారు. లగ్నజిత్ దౌరి, బీ.హేమ సుందర్, రుక్సానా కతూన్, జీ.నికిల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, పొలిషెట్టి ప్రసన్నగా గుర్తించారు. డీఎన్ఏ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించే అవకాశం ఉన్నది. అయితే మృతుల సంఖ్య 55కు పెరిగే అవకాశం ఉంది. బాయిలర్ పేలడంతో మూడంతస్తుల అడ్మినిస్ట్రేన్ భవనం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఆ శిథిలాల కింద 20 మంది కార్మికులు చిక్కుకున్నారు. వారి కోసం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా, ÷ర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ధ్వంసమైన ఎ÷–లాంట్‌ను పక్కకు తొలగించారు. కాగా, ప్రమాదంపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఉదయం అధికారిక ప్రకటన చేశారు. మొత్తం 47 మంది గల్లంతయ్యారని, ఇప్పటి వరకు 26 మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయని తెలిపారు. 20 మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని చెప్పారు. 27 మంది కార్మికుల ఆచూకీ తెలియాలేదన్నారు. తీవ్ర గాయాలతో 35 మందికి దవాఖానల్లో చికిత్స అందుతున్నదని, అందులో 11 మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. 57 మంది సురక్షితంగా ఇంటికి వెళ్లారని తెలిపారు.

# నగరంలో జోరువాన



**నేటి సాక్షి, హైదరాబాద్:** నగరంలో మరోసారి వర్షం బీభత్సం సృష్టిస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా కుండపోత వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, కూకట్‌పల్లి, ఎల్బీ నగర్, మియాపూర్, అమీర్‌పేట, టోలిచౌకి, బీరంగూడ, పటాన్ చెరువు, బీహెచ్‌ఈఎల్, షేక్ పేట్, మెహిదీపట్నం, లంగర్ హౌస్, కోఠి, గచ్చిబౌలి, అత్తాపూర్ లాంటి ప్రాంతాల్లో వర్షానికి ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించిపోయింది. అయితే, వర్షం కురవడంతో ఐటీ కారిడార్ లోని ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయింది. రోడ్లపైకి నీరు రావడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షానికి వాహనాలు స్లోగా ముందుకు కదలడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. మరి కొన్ని గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే, జీహెచ్‌ఎంసీ టాస్క్‌ఫోర్స్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు రంగంలోకి దిగాయి.

ప్రజల నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 2 జూలై 2025 హైదరాబాద్


# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది
- నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు
- నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



**నిజామాబాద్, జులై 1:** బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టీ పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మి కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

## గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**హైదరాబాద్, జులై 1:** ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం–బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# రెవెన్యూ సదస్సులు

### దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

### రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్, జులై 1: తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047‘ లక్ష్యం దిశగా..

## సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ

## లక్ష్యసాధనకు ముందుకు సాగాలని సూచన



**హైదరాబాద్, జులై 1:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘తెలంగాణ రైజింగ్ – 2047‘ లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా. బి. ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ‘మిషన్ కర్మయోగి‘ అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారిలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యేందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్దేశనర చేస్తూన్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఒ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.




# ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి

## కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి

## బిజెపిలో పాత, కొత్త భేదం లేదు

## యువత, మహిళలు పార్టీలోకి రావాలి

## కాంగ్రెస్ ఫేక్ యూనివర్శిటీని ఎదుర్కొంటాం

## బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు

**హైదరాబాద్, జులై 1:** ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి‘ అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కెసిఆర్ పాలన కోరుకుంటున్నారు

## బిజెపి కొత్త అధ్యక్షుడికి మాజీ స్పీకర్ మధుసూధనరావు చురక

**హైదరాబాద్, జులై 1:** బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారనే బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూధనాచారి తెలిపారు. ఆయనకు రాజకీయలా పట్ల అవగహన లేదని అర్థం అవుతుంది.. అతడి మాటలతో ప్రజల్లో కొత్త ఉత్సాహం నింపాలి అన్నారు. బీజేపీ బీసీని అధ్యక్షుడు చేస్తారని అన్నారు.. జాక్ పాట్ లాగా రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాడు రామచందర్ రావు.. ఇక, ఆయన అడుగు పెట్టగానే రాజా సింగ్ కమలం పార్టీకి రాజీనామా చేశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ని తక్కువ చేసి మాట్లాడినంత మాత్రన మా పార్టీని తక్కువ చేసినట్లు కాదు.. దేశంలో గతం కంటే బీజేపీ స్థానాలు తక్కువ వచ్చాయి.. కానీ, తెలంగాణ సీట్లు పెరుగాయని మాజీ స్పీకర్ మధుసూదన చారి వెల్లడించారు. ఇక, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తున్నారని బీజేపీని నమ్ముతారు అని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది అర్థం పర్థం లేని మాటలు.. ఇక, ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా మాటల్లో తెలంగాణలో దోపిడీ కొనసాగితుందని తెలుస్తుంది.. మా పార్టీని బాద్నాం చేయడానికి ఈ రెండు పార్టీలు ఒకటవ్వలని చూస్తున్నాయి.. తెలంగాణ ప్రజలకు రాజకీయ పార్టీలపై స్పష్టమైన అవగాహన ఉంది.. రెండు పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను చక్కదిద్దలేదు.. కేసీఆర్ పాలన పునరావృతం కావాలని ప్రజలు అంటున్నారు..

ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# పాశమైలారానికి ఎవరు బాధ్యులు?

సంపాదకీయం

కంపెనీ సైరన్ మోగే సమయానికి అంతా ఉత్సాహంగా తాము రోజూ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో చేరారు. పొద్దున్నే సద్దికట్టుకుని వచ్చిన వారు కొందరు...ఇక్కడే టిఫిన్ చేద్దామనుకున్న వారు మరికొందరు.. రోజూలాగు డ్యూటీలో చేరారు. ఇదే తమకు ఆఖరి రోజని..తమ వారిని ఇక చూడలేమని వారు అనుకోలేదు. అలాగే కుటుంబీకులు కూడా రోజులాగానే వీడ్కోలు పలికినా...సాయంత్రానికి మళ్లీ వస్తారన్న నమ్మకంతో ఉన్నారు. కనీసం కడసారి చూపుకైనా నోచుకోలేని దుస్థితిలో ఇప్పుడు ఉన్నారు. 45 కుటుంబాలు ఛిద్రమయ్యాయి. దీనికి ఎవరు బాధ్యులు. రక్షణ చర్యలు తీసుకోకుండా యథాలాపంగా నడిపిన కంపెనీదా... లేకపోతే, నిర్లక్ష్యం వహించిన అధికారులదా అన్నది తేలాలి. ఏ ప్రమాదం జరిగినా కంటితుడుపు చర్యలు తప్ప కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. పాశమైలారం కావచ్చు, ఇండస్ట్రియల్ పార్కుల్లోనే భద్రత డొల్ల అని తేలింది. సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే ఇలాంటి వందల కంపెనీలు నడుస్తున్నాయి. పేరుకే కార్మికశాఖ ఉంది. కార్మికుల గురించి వారు పెద్ద స్పందించరు. హైదరాబాద్ క్రాస్ రోడ్డులో ఉన్న అంజయ్య భవన్‌కు వెళితే ఎన్నో దీనగాథలు కనిపిస్తాయి. కార్మికశాఖ మంత్రి కావచ్చు...అసలు మంత్రులకే తమ విధులేమిటో తెలియదు. కేవలం మంత్రి పదవులే లక్ష్యంగా పెట్టుకుని రాజ్యమేలుతున్నారు. కార్మిక శాఖను చూస్తున్న మంత్రికి ఎన్ని కర్మాగారాలు ఉన్నాయి..వాటిని సక్రంగా మెయింటెయిన్ చేస్తున్నారా లేదా తెలుసుకునే అవకాశం రాలేదు. ఎందుకంటే ఆయన పదవి చేపట్టి నెలకూడా దాటి ఉండకపోవచ్చు. అలాగని గతంలో పనిచేసిన కార్మిక మంత్రులు ఎవ్వరూ కూడా ఈ ఛాలయకు రాలేదు. పదవి ఇచ్చిన రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవడం, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంతోనే ఆయనకు సరిపోయింది. నిజానికి ఏ మంత్రికీ తమ శాఖలో ఏముందో, ఏం జరుగుతందో తెలియదు. రాజకీయాలు తప్ప మరోటి వారికి తెలియదు. బిజెపి అధ్యక్షుడు ఎవరు..బిసియా, బ్రాహ్మణుడా అన్న చర్చ చేయడంలోనే మంత్రుల కాలం గడిచింది. చనిపోయినవారిలో ఇప్పుడు ఎందరు బిసిలు, ఎస్సీలు పోయారు, ఎంతమంది అగ్రకులాల వారు తప్పించుకున్నారో ఈ మంత్రులను అడిగి తెలుసుకోవాలి. ప్రాణానికి కులమతం లేదని తెలుసు కోవాలి. అందుకే ప్రమాదానికి గల కారణాలు వెతకాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మరో దుర్ఘటన జరక్కుండా మంత్రి వివేక్ కార్మిక శాఖను అప్రమత్తం చేయాలి. సిగాచి లాంటి సంస్థలను జల్లెడ పట్టాలి. నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు నడుస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాలి. ఎందుకంటే సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఇలా ఎందుకు జరిగిందన్నది ప్రాథమిక విచారణ జరగాలి. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారంటే తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వారాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. ఇక ఇక్కడ కార్మికులే కాదు..అందులో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాదంలో కడపజిల్లాకు చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకున్న మధురజ్ఞాపకం మ-రువకుండానే అనంతలోకాలు పోయారు. మొన్నటికి మొన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద ఘటనకు సంబంధించిన విషాదం మరువక ముందే ఈ ఘటన జరగడం విచారకరం. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని కార్మిక మంత్రి వివేక్ తెలిపారు. అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. ఫిర్యాదు చేయడం కాదు...అలా జరుగుతుందా లేదా అన్న విషయం ఆరా తీయాల్సింది కార్మికశాఖనే. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలు రసాయన పరిశ్రమల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైన ప్రమాదం జరిగినప్పుడే యాజమాన్యాలు పలు జాగ్రత్తలు తీసుకుంటాయి. తర్వాత భద్రతా పరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. ముఖ్యంగా రసాయన పరిశ్రమలను చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. రసాయనాల మధ్య ఒత్తిడి పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే కంపెనీకి సంబంధించిన ఇంజినీర్లతో యంత్రాలను తనిఖీ చేయించాలి. జిల్లా అధికారులూ పరిశ్రమలను నిరంతరంగా తనిఖీ చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలకు వెళ్తుంటారు. వీరు తనిఖీలు చేసి ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి అనుమతులు ఇస్తుంటారు. క్షుణ్నంగా పరిశీలన చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పరిశ్రమల నిర్వహణ ఉండాలి. ఇవి కాగితాల్లోనే కనిపిస్తాయి. ప్రతి పరిశ్రమలలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ వాహనాలు, సిబ్బంది ఉండాలి. అంతేకాదు అగ్నిమాపక సిబ్బందిని వారే నియమించుకోవాలి. ఈ కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. కానీ ఒక్కరిని కూడా నియమించు కోలేదు. నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవట్లేదు. తక్కువ వేతనాలు ఇస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలనే పనిలోకి తీసుకుంటున్నారు. చిన్నచిన్న ప్రమాదాల బారినపడి కార్మికులు మృతిచెందిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇవన్నీ ఇకనుంచి బంద్ కావాలి. క్షేత్రస్థాయిలో ఒక్కో పరిశ్రమను అడుగడుగునా తనిఖ్రు చేయాలి. నిపుణుల బృందంద పరిశీలించాలి. అప్పుడే ప్రమాదాలను కొంతయినా నివారించగలుగుతామని గుర్తించాలి.

# రూ.1.07 లక్షల కోట్లు

- పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం
- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినెట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినెట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, జులై 1:** పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. వీటిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ), పరిశోదన-అభివృద్ధి-ఆవిష్కరణ , జాతీయ క్రీడావిధానం 2025, తమిళనాడులో కీలక మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టు ఉన్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిశోధానాభివృద్ధి, ఆవిష్కరణ రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రీసెర్చ్ డవలప్‌మెంట్ అండ్ ఇన్నొవేషన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.1 లక్ష కోట్లు కేటాయించింది. ఇజ్రాయెల్, యూఎస్, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన గ్లోబల్ మోడల్స్‌ను అధ్యయనం చేసి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన అంతర్జాతీయ రోడ్‌మ్యాప్ ఆధారంగా ఈ స్కీమ్ ఉంటుంది. ప్రైవేటు రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్టు తెలిపింది. ఈ పథకం కింద ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ, వడ్డీరహిత దీర్ఘకాలిక ÷నాన్సింగ్ అందించనున్నారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదు-పాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఎఐ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదు-పాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. దక్షిణ భారతదేశంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంలో భాగంగా తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం సెక్షన్ల మధ్య నాలుగు లేన్ల నేషనల్ హైవే విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది

# మేడ్చల్ కంపెనీలో పేలుడు: ఒకరిగి గాయాలు



**మేడ్చల్ , జులై 1 :** పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఫార్మా కంపెనీలో సోమవారం భారీ పేలుడు ఘటన తరహాలోనే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మంగళవారం ప్రమాదం చోటుచేసుకుంది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కంపెనీ పేలుడు సంభవించింది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పారిశ్రామికవాడలోని ఆల్కలాయిడ్ కంపెనీలో బాయిలర్ పేలి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. షాపూర్‌కు చెందిన మూల శ్రీనివాస్ రెడ్డి గత 12 సంవత్సరాలుగా కంపెనీలో పనిచేస్తునాడు. ఉదయం కంపెనీలో బాయిలర్ ఒకసారిగా పేలడంతో అతను కుప్పకూలిపోయాడు. దీంతో కంపెనీలోని తోటి కార్మికులు అతనిని స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే, ఈ విషయం బయటకి రాకుండా కంపెనీ యాజమాన్యం గోప్యంగా ఉంచింది.



# ఖైదీల వివరాలు పంచుకున్న భారత్, పాక్

**న్యూఢిల్లీ, జులై 1:** భారత్, పాకిస్థాన్‌లు తమ కస్టడీలో ఉన్న పౌర ఖైదీలు, మత్సకారుల వివరాల జాబితాలను మంగళవారం పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. వీటి ప్రకారం ప్రస్తుతం పాక్ చెరలో భారతీయులు, భారతీయులుగా పరిగణిస్తున్న 246 మంది పేర్లను వెల్లడించింది. వారిలో 53 మంది పౌర ఖైదీలు, 193 మంది మత్సకారులు ఉన్నారు. ఇస్లామాబాద్ లోని భారత హైకమిషన్‌కు పాక్ ప్రభుత్వం ఈ వివరాలు అందించిందని విదేశాంగ శాఖ వెల్లడించింది. వారిని త్వరగా విడుదల చేసి స్వదేశానికి పంపించాలని భారత ప్రభుత్వం ఈ సందర్భంగా పాక్‌ను కోరింది. అదే సమయంలో భారత్ కూడా తమ జైళ్లలో ఉన్న పాక్ ఖైదీల వివరాలున్న జాబితాను ఢిల్లీ లోని పాక్ హైకమిషన్‌కు అందించింది. మన అదుపులో పాక్ జాతీయులు, పాక్‌జాతీయులుగా పరిగణిస్తోన్న వారు 463 మంది ఉన్నారు. అందులో 382 మంది పౌర ఖైదీలు కాగా, 81 మంది జాలర్లు. 2008లో చేసుకున్న ఒప్పందం ప్రకారం? ఇరు దేశాలు ఏటా రెండుసార్లు జనవరి 1, జులై 1 దౌత్యమార్గాల ద్వారా ఈ వివరాలను పరస్పరం పంచుకుంటాయి. ఈ ఒప్పందం ద్వారా భారత్ పాక్ మధ్య ఖైదీల గుర్తింపు, విడుదల పక్రియ వేగవంతం అయింది.



# హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలు

## కోవిడ్ వ్యాక్సిన్ కావచ్చన్న సిఎం సిద్దరామయ్య అనుమానం

**బెంగళూరు, జులై 1 :** కర్ణాటకలోని హసన్ జిల్లాలో గుండెపోటుతో మృతిచెందుతున్న వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతుండటాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎట్టకేలకు అంగీకరించారు. ఒకే జిల్లాలో 20 మందికి పైగా మరణించడం ఆందోళన కలిస్తోందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్‌ను హడావిడిగా ఆమోదించడం, ప్రజలకు పంపిణీ చేయడం కూడా కారణం కావచ్చని వ్యాఖ్యానించారు. 'గత ఒక్క నెలలోనే హసన్ జిల్లాలో 20 మందికి పైగా గుండెపోటుతో మరణించారు. ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంది. వరుస మరణాల వెనుక కారణాన్ని కనిపెట్టి, పరిష్కారం చెప్పేందుకు జయదేవ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియోవాస్క్యులర్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాథ్ సారథ్యంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేశాం. పది రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని కోరాం' అని సిద్ధరామయ్య ఆ ట్వీట్‌లో తెలిపాకు. రాష్ట్రంలో యువకులు అకస్మాత్తుగా మరణించడం వెనుక కారణాలపై గత ఫిబ్రవరిలో ఏర్పాటు చేసిన కమిటీకే ఈ బాధ్యత అప్పగించామని, కోవిడ్ వ్యాక్సిన్ వల్ల ప్రతికూల పరిణామాలు ఎదురయ్యాయా అనే దానిపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందన్నారు. గుండెపోటు మరణాలు పెరగడానికి కోవిడ్ వ్యాక్సిన్ కారణం కావచ్చని ప్రపంచ వ్యాప్తంగా పలు అధ్యయనాలు ఇటీవల వెల్లడించాయని చెప్పారు. ఈ విషయంలో విమర్శలు చేసే ముందు బీజేపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని విమర్శించారు. హసన్ జిల్లాలో అకస్మాత్తుగా గుండెపోటు మరణాలు చోటుచేసుకోవడానికి అసలు కారణానికి కనిపెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నామని సీఎం చెప్పారు. ఈ లక్ష్యంతోనే ప్రజారోగ్య పరిరక్షణ కోసం 'హృదయ జ్యోతి', 'గృహ ఆరోగ్య' వంటి పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ నాయకత్వంలో నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# లంచం తీసుకుంటూ పట్టబడ్డ జిహెచ్‌ఎంసి ఉద్యోగి

**హైదరాబాద్,జులై 1:** లంచం తీసుకుంటుండగా జిహెచ్‌ఎంసి మూసాపేట్, సీనియర్ అసిస్టెంట్‌ను ఎసిబి అధికారులు మంగళవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం జిహెచ్‌ఎంసి, మూసాపేట్ సర్కిల్ 23లో, ఎం.సునీత సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తోంది. బాధితుడి తల్లి పేరుపై ఉన్న ఆస్తిని తన పేరుపై మార్చి మ్యూటేషన్ చేయాలని ప్రాపర్టీ ట్యాక్స్ విభాగంలో పనిచేస్తున్న సునీతను సంప్రదించాడు. ఈ పనిచేసేందుకు సునీత రూ.80,000 లంచం డిమాండ్ చేసింది. పలుమార్లు కలిసి బతిమిలాడగా, చివరకు రూ.30,000లకు చేస్తానని, అంతకంటే తక్కువకు చేయనని చెప్పింది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు సునీతకు రూ.30,000 ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అరెస్టు చేసి నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించింది. నిందితురాలిని ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 2 జూలై 2025 హైదరాబాద్




# జూనియర్ కళాశాలలో మెరుగైన బోధన అందించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**నేటి సాక్షి, సిరిసిల్ల:** జూనియర్ కళాశాలలో మెరుగైన బోధన అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ విద్య పై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లతో సమీక్ష నిర్వహించారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎనరోల్ మెంట్, ఇంటర్ పరీక్షా ఫలితాల, జూనియర్ కళాశాలలో మైనర్ రిపేర్, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, పోటి పరీక్షల శిక్షణ, ఫైర్ సేఫ్టీ, ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని పది ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలో మొదటి సంవత్సరం 1777 అడ్మిషన్స్ సాధించడం లక్ష్యం కాగా, 63శాతం 1116 మంది విద్యార్థులు ఎనరోల్ చేసుకోవడం జరిగిందన్నారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్ , విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం రూ.1కోటి 80 లక్షలు మంజూరు చేసిందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### అర్థమయ్యే రీతిలో బోధించాలి

జూనియర్ కళాశాలలో అందించే విద్య నాణ్యత పెరగాలన్నారు. లెక్చరర్ సకాలంలో కళాశాలకు హాజరు కావాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని సూచించారు. 2024-25 విద్యా సంవత్సరంలో సప్లిమెంటరీ పరీక్షలు ముగిసిన తర్వాత వేములవాడ ,ఎల్లారెడ్డి పేట, ఇల్లంతకుంట కళాశాలలో ఫలితాలు తక్కువగా వచ్చాయని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ విద్య చాలా వెనకబడిందని, మౌలిక వసతుల కల్పన పనులు, పరీక్ష ఫలితాలో చాలా ఇంప్రూవ్ కావాలని అన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి జూనియర్ కళాశాలలో రెగ్యులర్ గా స్టూడెంట్ కౌన్సిలర్ల ద్వారా విద్యార్థులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేసి పోలీసుల సహకారంతో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు కెరియర్ కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. జూనియర్ కళాశాలలో క్రీడలు ఆడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ప్రత్యేక శిక్షణతో మంచి ఫలితాలు

మన జిల్లాలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు మెడిసిన్, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల కోసం అందించిన ప్రత్యేక శిక్షణ కారణంగా మంచి ఫలితాలు సాధించారని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, ఇతర పోటీ పరీక్షల పుస్తకాలు , టెన్నిస్ కోర్ట్ టేబుల్ టెన్నిస్ క్యారం బోర్డులు చెస్ బోర్డులు ఏర్పాటు చేసి అందించాలని సూచించారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆ రూట్లలో కాలేజీ సమయాలకు అనుగుణంగా బస్సులు నడిచేలా ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీ గితే**



**నేటి సాక్షి, సిరిసిల్ల:** సైబర్ నేరాలపై వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, బ్యాంకులో ఫ్రీజ్ అయిన నగదు బాధితులకు అందేలా కృషి చేయడంతో పాటు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం సైబర్ వారియర్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మహేశ్ బీ గితే సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్‌లో నియమించబడ్డ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలన్నారు. సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే కంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ లేదా ఎన్‌సీఆర్‌పీ, దగ్గర ఉన్న పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్ ని సంప్రదించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్‌కి ప్రత్యేకంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక ఫోన్ నెంబర్ అందజేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న సైబర్ వారియర్స్ కి అనుమానిత లింక్స్ విశ్లేషించడం,అలాగే సోషల్ మీడియా,ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

### విద్యావంతులే అధికం

సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని, మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. పోలీస్ అధికారులు నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులని కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండేందుకు అప్రమత్తతే ప్రధాన ఆయుధం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సైబర్ సెల్ ఆర్ఎస్ఐ జునైద్, సైబర్ సెల్ సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- చింతల్ ఠాణా ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం తనిఖీ

**నేటి సాక్షి, వేములవాడ:** విద్యాలయాల్లోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్అండ్ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాల భవనం అంతస్థు పైన కిచెన్ షెడ్ నిర్మించాలని, వెంటనే పనులు ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించి, నిత్యం అభ్యసన చేయించాలని కలెక్టర్ సూచించారు.డెస్క్ లు తక్కువగా ఉండడంతో, మరో పాఠశాల నుంచి తెప్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదు-పాయాలు కల్పించాలని ఆదేశించారు.

### అంగన్వాడీ కేంద్రం అకస్మిక తనిఖీ

చింతల్ ఠాణా ఆర్అండ్ఆర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఎంత మంది చిన్నారులు ఉన్నారు? ఈరోజు ఎంత మంది వచ్చారు అనే వివరాలను ఆరా తీశారు. అర్హులైన పిల్లలందరికీ బాలామృతం, కోడిగుడ్లు అందరికీ అందించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువును కొలిచి పరిశీలించారు. చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్, రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్, స్టాఫ్‌నర్సుకు సన్మానం

**నేటి సాక్షి, ఖైరతాబాద్:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని బస్తీ దవాఖానాలో ప్రజలకు సేవలందిస్తున్న డా.సుజేర యాస్మిన్, స్టాఫ్ నర్సు ప్రభావతిని మంగళవారం జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటూరి రమేశ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, ప్రజల ప్రాణాలను కాపాడే ఉదాత్త భావోద్వేగమన్నారు. అవిశ్రాంత కృషి, త్యాగం, అంకితభావంతో ఆరోగ్య సంరక్షణ అందించే వైద్యుల సేవలు అమూల్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల రాజు, అబ్దుల్ గని, బోయ సాయిలు, కమతల బాలస్వామి, కావలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్లీజ్ మా స్కూలుకు బస్సు వేయండి

**నేటి సాక్షి, వేములవాడ:** ప్లీజ్.. డీఎం సార్.. మా స్కూలుకు బస్సు వేయండి.. అంటూ కేంద్రీయ విద్యాలయ సిరిసిల్ల పాఠశాల విద్యార్థులు వేములవాడ డీఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎం శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తంగళ్లపల్లి మండలం పద్మనగర్ గ్రామపంచాయతీ పరిధిలో కేంద్రీయ విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో కేంద్రీయ విద్యాలయ పాఠశాల సిరిసిల్ల జిల్లాలో నెలకొల్పారు. ఈ పాఠశాలకు వేములవాడ ప్రాంతం నుండి నిత్యం దాదాపుగా 120 మందికి పైగా పిల్లలు వెళ్తుంటారు. పైసలున్నోల్లు ఆటోలకు వెళ్తుండగా, సుమారు 60 మంది పేద పిల్లలు ఆర్టీసీ బస్సులోనే వెళ్తున్నారు. ఉదయం 7:00 కల్లా వేములవాడ తిప్పాపురం ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రయాణం చేసి స్కూల్ కి వెళ్లడం అక్కడ రోడ్డును క్రాస్ చేయడం చాలా ఇబ్బందిగా తయారైందని, అది హైదరాబాద్ సిద్దిపేట రహదారి కావడం చేత రోడ్డు ఎప్పుడు కూడా రద్దీగా ఉంటుందని విద్యార్థులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేకించి వేములవాడ నుండి మా పాఠశాలకు బస్సును ఏర్పాటు చేయండి అంటూ నిరసనగా దిగారు. బస్సు ఏర్పాటు చేయండి అంటూ ఇప్పటికే పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు డీఎంను కోరుతున్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను రెండుసార్లు కలిసి విజ్ఞప్తి చేసినా, ఫలితం శూన్యం అని విద్యార్థులు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ పాఠశాల విద్యార్థులు అఖిలేశ్వర్, అస్మిక, సుదీష్, నాభవజ్ఞ, భవిత, సిద్ధార్థ, విగ్నేష్, మన్విత, శ్రీహాన్, సాయిల్, సాన్వి త్ తదితరులతోపాటు 50 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉదయం సందర్శన.. మధ్యాహ్నం సౌకర్యాల కల్పన

**నేటి సాక్షి, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్అండ్ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులకు మరిన్ని డెస్క్ లు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. డెస్క్ లు వేరే పాఠశాల నుంచి తెప్పించాలని విద్యాలయం సందర్శించిన సందర్భంగా సూచించగా, విద్యా శాఖ అధికారులు తరలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా డెస్క్ లు ఏర్పాటు చేయడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభాత నేటి సాక్షి

# పారిశుధ్య సిబ్బందిని కేటాయించాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**నేటి సాక్షి, ఆసిఫాబాద్ :** జిల్లాలోని రాజంపేట గ్రామపంచాయతీకి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుంచి వెంటనే పారిశుధ్య సిబ్బందిని కేటాయించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ, రాజంపేట గ్రామపంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పడే సమయంలో రాజంపేటను 10 వార్డులతో నూతన గ్రామపంచాయతీగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలో 1,750 మంది జనాభా ఉన్నారని, పారిశుధ్య సిబ్బందిని ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుండి కేటాయించాలని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు రాజంపేట గ్రామపంచాయతీలో ప్రతిరోజు తడి, పొడి చెత్తలను ఇంటింటి నుండి సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. రాజంపేట గ్రామపంచాయతీకి ట్రాక్టర్, చెత్తను తరలించే ట్రాలీలు అందించాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్షాకాలం అయినందున ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, మందులను పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**నేటి సాక్షి, వాంకిడి :** నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రతిష్ట భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. జిల్లాలోని వాంకిడి మండలం లింబుగూడ గ్రామంలోని బహుళార్థక సాధక కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులపై అధికారులతో పురోగతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహ నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని, పనులలో నాణ్యత పాటించాలని, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా సంక్షేమ శాఖ సహాయ ఇంజనీర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రం మెడలు వంచితేనే హక్కులు సాధ్యం

9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలి

ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ ఎండీ అక్రమ్

**నేటి సాక్షి, కోల్ బెల్ట్ :** కేంద్రం మెడలు వంచితేనే హక్కులు సాధించుకోవచ్చని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ ఎండీ అక్రమ్ పేర్కొన్నారు. మంగళవారం ఆర్జీ2 ఏరియాలోని ఓసీపీ3లో ఈ నెల 9న నిర్వహించే సమ్మె విజయవంత సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ్ మాట్లాడారు. 44 కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ 9 సమ్మె తలపెట్టారని, దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు పెద్దకొడుకుగా మారారని ప్రధాని నరేంద్ర మోడీ వైఖరిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల కుదింపు పై, ప్రైవేటీకరణ పై వెనకడుగు వేయకుంటే భవిష్యత్తులో భారత రైతాంగ ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని కార్మిక వర్గం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వ వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, సెంట్రల్ జాయింట్ జనరల్ సెక్రెటరీ దశరథం గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఐరెడ్డి సంపత్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాలిగామ మల్లేష్, బ్రాంచ్ సెక్రటరీ ఆకుల రాజిరెడ్డి, ఫిట్ సెక్రటరీ కొంగర రవి,బర్ల రవీందర్,ఏఐటియుసి నుండి సీతారామయ్య, వైవి రావు, జి రవీందర్,టీబీజీకేఎస్ నుండి మిరియాల రాజిరెడ్డి, ఆయిల్ శ్రీనివాస్, సీఐటీయూ నుండి రాజిరెడ్డి, ప్రవీణ్ , ఐఎఫ్టీయూ నుంచి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనులకు ఇసుక వేగంగా అందించాలి : కలెక్టర్



**నేటి సాక్షి, మంచిర్యాల:** ప్రభుత్వం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో భాగంగా పనులకు అవసరమైన ఇసుకను త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదా యంలోని కలెక్టర్ చాంబర్లో గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుకను వేగంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుకను టీజీఎండీసీ ఆధ్వర్యంలో అందించాలని, పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పనులకు అవసరమైన కంకరను జీరో పర్మిట్ సిస్టమ్ ద్వారా వాహనాలకు వే-బిల్ ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రత్యేక బృందాలు

ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేయాలి ● ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**నేటి సాక్షి, ఆసిఫాబాద్ :** బాలకార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్ ముస్కాన్, ఎఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, 2 ఎస్.ఐ లు, 2 హెడ్ కానిస్టేబుల్స్, 4 కానిస్టేబుల్స్, 2 మహిళ కానిస్టేబుల్స్ మొత్తం 10 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు విద్యాశాఖ, కార్మిక శాఖ, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హోటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, గోదాములు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.





## కార్మిక వ్యతిరేక కోడ్లను వెంటనే రద్దు చేయాలి : సీఐటీయూ

**నేటి సాక్షి, బెజ్జూర్:** మండల కేంద్రంలోని దివ్య జ్యోతి మండల సమైక్య ఇంద్ర క్రాంతి పథకం కార్యాలయంలో సామాజిక కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు. గతంలో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చిన విధంగానే కార్మికులపై కూడా తన పాషవియా ధోరణి అవలంబిస్తుందన్నారు. దశాబ్దాలుగా దేశ కార్మికులందరూ పోరాటం చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టిందన్నారు. వీటిని రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఈ నెల 9వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెలో అసంఘటిత రంగ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతను చాటుతూ బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసే అంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. అనంతరం ఏపీఎం మోహన్ లాల్ కు మండలంలోని గ్రామ సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న ఐకేపీ సామాజిక కార్యకర్తలతో కలిసి సమ్మె నోటీసు అందించారు. 9న కార్మికులందరూ సమ్మెలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు సుజాత, పార్వతీ, జయసుధ, సత్యయ్య, దేవాజి, కేశవ్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## 72 గంటల కళాశాలల బంద్ విజయవంతం చేయండి

పీడీఎస్ యూ జగజంపుల తిరుపతి



**నేటి సాక్షి, ఆసిఫాబాద్ టౌన్:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్‌షిప్‌ఫీజు రీయింబర్స్‌మెంట్‌వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రేపటి నుంచి 3 రోజుల పాటు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్ యూ జగజంపుల తిరుపతి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడం వల్ల పేద విద్యార్థు ఉన్నత చదువుకు దూరం అవుతున్నారని ఆరోపించారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం స్కాలర్‌షిప్‌ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని, తక్షణమే స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమించాల్సిన వస్తుందని తెలిపారు.

## కేజీబీవీలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నేటి సాక్షి, తాండూర్:** తాండూర్‌లోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన పని చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మండల విద్యాధికారి ఎస్ మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసిస్టెంట్ కుక్, రెండు డే వాచ్ ఉమెన్, స్కావెంజర్/స్వీపర్ పోస్టులకు స్థానిక మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు 7వ తేదీ స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు 7 వ తరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 45 వయసు ఉండాలని, డే వాచ్ ఉమెన్ పోస్ట్ కు 10వ తరగతి ఉత్తీర్ణత, స్కావేంజర్/స్వీపేర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు.

## సమాజాన్ని మార్చేశక్తి మీడియాకు ఉంటుంది

డీసీసీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు



**నేటి సాక్షి, ఆసిఫాబాద్ టౌన్:** సమాజంలో నూతన మార్పులు తెచ్చే గొప్ప శక్తి మీడియాకు ఉంటుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. ఆసిఫాబాద్‌కు నూతనంగా ఎంపికైన ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాల్, శ్రీనివాస్, ఎలక్ట్రానిక్స్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు సాయి కుమార్, సదాశివును మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జైనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అనేది ఎంతో గొప్ప ఆయుధమన్నారు. దానిని ఉపయోగించి సమాజంలో మంచి మార్పులు తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులకు నూతన కమిటీ కలిసి రావాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలేష్ గౌడ్, మల్లేష్, చరణ్, శ్యామ్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
బుధవారం
2 జూలై 2025
హైదరాబాద్


# నేడు భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు

### ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరగనున్న మ్యాచ్

### నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తున్న ఇరు జట్ల ఆటగాళ్ళు



భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు బుధవారం (జూలై 2న) ఆరంభం కానుంది. ఎడ్జ్ బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఇరు జట్లు కూడా ఈ మ్యాచ్ లో విజయం సాధించాలనే పట్టుదల మీద నెట్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తొలి టెస్టులో విఫలం అయిన శార్దుల్ ఠాకూర్, సాయి సుదర్శన్‌లను పక్కన పెట్టాలనే యోచనలో టీమిండియా మేనేజ్ మెంట్ ఉన్నట్లు తెలుస్తుంది. తొలి టెస్టులో శార్దుల్ ఠాకూర్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి కేవలం 4 పరుగులు చేశాడు. రెండు వికెట్లు మాత్రమే తీశాడు. ఇక సాయి సుదర్శన్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయ్యాడు. రెండో ఇన్నింగ్స్ లో 30 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. అయితే జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వీరిద్దరిని పక్కన పెట్టాలనే ఉద్దేశంలో టీమిండియా ఉంది. వీరిద్దరి స్థానాల్లో నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్‌లు తుది జట్టులో వచ్చే అవకాశం ఉంది. ఇక తొలి టెస్టు మాదిరే రెండో టెస్టులోనూ బరిలోకి దిగే ప్లేయింగ్ ఎలెవెన్‌ను 48 గంటల ముందుగానే ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. టీమిండియా ఇప్పటి వరకు తుది జట్టును ఒక్కసారి కూడా ముందుగా ప్రకటించలేదు. కానీ, ఇంగ్లండ్ అలా కాదు.. ముందే ప్రకటించింది. ఇక రెండో టెస్టులో జోఫ్రా ఆర్చర్‌కు తుది జట్టులో చోటు కల్పించలేదు. తొలి టెస్టులో బరిలోకి దిగిన జట్టుతోనే బరిలోకి దిగనుంది. తొలి టెస్టులో నెగ్గిన ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో కొనసాగుతుంది. ఈ క్రమంలో రెండో టెస్టులో ఓడినా వారికి పెద్దగా నష్టం జరగదు. దాంతోనే ఇంగ్లండ్ జోఫ్రా ఆర్చర్‌ను పక్కన పెట్టి ఉండొచ్చు. విన్నింగ్ టీమ్‌ను ఎందుకు మార్చడం అనే ఉద్దేశంలో కూడా ఇంగ్లండ్ మేనేజ్ మెంట్ ఉండొచ్చు. ఇక తొలి టెస్టులో ఇంగ్లండ్ తరఫున ఒలీ పోప్, బెన్ డకెట్‌లు సెంచరీలు బాదారు. క్రాలీ, బ్రూక్, రూట్, స్టోక్స్‌లు ఆకట్టుకున్నారు. ఇక బౌలింగ్ లో టంగ్, కార్స్, స్టోక్స్‌లు రాణించారు. ఈ క్రమంలో రెండో టెస్టులో కూడా ఇదే తరహా ప్రదర్శన ఇవ్వాలనే యోచనలో ఇంగ్లండ్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇక పిచ్ విషయానికి వస్తే.. నాలుగో ఇన్నింగ్స్ కష్టంగా ఉంటుంది. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ నాలుగు ఇన్నింగ్స్‌ల సగటును చూస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులు.. రెండో ఇన్నింగ్స్ లో 280 పరుగులు.. మూడో ఇన్నింగ్స్‌లో 230 నుంచి 250 పరుగులు.. నాలుగో ఇన్నింగ్స్‌లో 170 నుంచి 200 పరుగుల మధ్య ఉంది.

ఇంగ్లండ్ తుది జట్టు :

జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, కార్స్, టంగ్, బషీర్

టీమిండియా తుది జట్టు (అంచనా) : శుబ్ మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, బుమ్రా/అర్ష్ దీప్ సింగ్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ

#### 58 ఏళ్లుగా ఎడ్జ్‌బాస్టన్ లో గెలవని టీమిండియా

ఇక్కడ ఇప్పటి వరకు 8 టెస్ట్‌లు ఆడిన టీమిండియా.. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఏడు మ్యాచ్‌ల్లో ఓడిన టీమిండియా ఒకే ఒక్క మ్యాచ్ డ్రా చేసుకుంది. అది కూడా 39 ఏళ్ల క్రితం(1986) డ్రా చేసుకుంది. 1967 నుంచి ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్న టీమిండియా ఒక్క విజయం సాధించలేదు. 2022లో చివరిసారిగా ఇక్కడ జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 378 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేధించింది. ఈ వేదికపై విరాట్ కోహ్లీ , రిషభ్ పంత్‌కు మెరుగైన రికార్డ్ ఉంది. ఎడ్జ్‌బాస్టన్ పిచ్ సాంప్రదాయకంగా పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా తొలి రెండు రోజులు పేస్‌కు సహకరిస్తోంది. వాతావరణం చల్లగా ఉండి, పిచ్‌పై పచ్చ గడ్డి ఉంటే బంతి స్వింగ్ అవుతోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్ది పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతోంది. ఆట ఆఖరి రోజుకు చేరితే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్‌కు అనుకూలిస్తోంది. ఇక్క టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకోవడానికి మొగ్గు చూపుతోంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలో రెండో టెస్ట్‌లో బుమ్రా ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## యశ్ దయాల్‌పై కేసు నమోదు

క్రికెటర్ యశ్ దయాల్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి, లైంగికంగా వేధించాడని ఓ మహిళ ఆరోపించింది. బాధితురాలు మాట్లాడుతూ, %=జదీ% స్టార్ బౌలర్ యశ్ దయాల్‌తో తాను 5 సంవత్సరాలు రిలేషన్‌లో ఉన్నానని, అయితే ఆ సమయంలో తను శారీరకంగా, మానసికంగా వేధించాడని మహిళ సంచలన ఆరోపణలు చేశారు. గత శనివారం తొలిసారిగా ఆరోపణలు రాగా, యశ్ దయాల్‌కు చాలా మంది మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. దైనిక్ భాస్కర్ ప్రకారం, యూపీలోని ఘజియాబాద్ కు చెందిన ఓ మహిళ చీఫ్ మినిస్టర్ ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా క్రికెటర్ యశ్ దయాల్‌పై ఫిర్యాదు చేశారు. అతడికి పలువురు మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆమె ఆరోపించారు. ఫిర్యాదుపై స్పందించిన ఘజియాబాద్ పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసిన తర్వాత ఆర్సీబీ పేసర్ యశ్ దయాల్‌కు నోటీసులు పంపారు. యశ్ దయాల్‌కు ఈ మహిళతో సోషల్ మీడియా ద్వారా పరిచయం కాగా, వారి మధ్య చాటింగ్ ప్రారంభమైందని ఇదే నివేదికలో పేర్కొన్నారు. ప్రయాగ్ రాజ్‌లో కలిసినట్లు తెలిపింది. ఈ మహిళ యశ్ దయాల్ కుటుంబంతో సైతం క్లోజ్‌గా ఉండేదని, వారి ఇంటికి కూడా వెళ్లానని చెబుతోంది. ఆమె గతంలో ఎడ్ టెక్ కంపెనీలో జాబ్ చేసింది. అయితే యశ్ దయాల్ తండ్రి మాత్రం ఆరోపణలు చేసిన మహిళను గుర్తించడానికి నిరాకరించారు. ఫిర్యాదు చేసిన మహిళ మాట్లాడుతూ, తాను ఫిబ్రవరి 2025లో %=జదీ% ఆటగాడి వివాహ వేడుకలో పాల్గొన్నానని తెలిపింది. అప్పుడే యష్ దయాల్ నిశ్చితార్థం గురించి చర్చ జరిగింది. తనతో రిలేషన్ లో ఉన్న సమయంలోనూ ఆటగాడు పలువురు మహిళలతో రిలేషన్‌లో ఉన్నాడని ఆమె చెప్పింది. ఏప్రిల్ 17న తనకు మరో మహిళ నుండి ఫోన్ వచ్చిందని, యశ్ దయాల్ తనతో రిలేషన్‌లో ఉన్నట్లు ప్రూఫ్స్ ఉన్నాయని పేర్కొంది. మరో ముగ్గురు మహిళలు కూడా క్రికెటర్‌పై ఇలాంటి ఆరోపణలు చేయడంతో హాట్ టాపిక్ అవుతోంది. దైనిక్ భాస్కర్ ప్రకారం, ఆ మహిళ మాట్లాడుతూ, "అధికారం, డబ్బు, పరపతి ద్వారా ఈ కేసును నీరు గార్చడానికి ప్రయత్నిస్తున్నారు. నాకు భారత న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉంది. అతను నన్ను మోసం చేస్తున్నాడు. అతడి కుటుంబ సభ్యులు నాతో తప్పుగా ప్రవర్తించడంతో నేను చట్టాన్ని ఆశ్రయించాను" అని పేర్కొంది. ఐపీఎల్ ఫైనల్ సందర్భంగా ఆమె యశ్ దయాల్ కుటుంబంతో కలిసి నరేంద్ర మోడీ స్టేడియంలో కనిపించింది. ఆ ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. ఆ తర్వాత ఆ జంట జూన్‌లో యశ్ దయాల్ సోదరి, స్నేహితుడితో కలిసి ఊటీకి వెళ్లి వెస్టన్ వ్యాలీ రిసార్ట్‌లో స్టే చేశారు. ఆ ట్రిప్ లో తీసుకున్న ఫోటోలను సైతం ఇద్దరూ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. యశ్ దయాల్ దేశవాలీ క్రికెట్‌లో ఉత్తరప్రదేశ్‌కు, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అతడు ఎడమచేతి వాటం గల పేస్ బౌలర్.

## రెండో టెస్టులో ఆకాశ్ దీప్‌ను ఆడించండి

### టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా.. మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో టీమిండియా తలపడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉండనున్నాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ సిరీస్‌లో బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడుతాడని టీమిండియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే తెలియజేసింది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రా.. రెండో టెస్ట్‌కు దూరంగా ఉంటాడని వార్తలు వస్తున్నాయి. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే బుమ్రా దూరమైతే అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బదులు.. మహమ్మద్ షమీ తరహా బౌలర్ అయిన ఆకాశ్ దీప్‌ను తీసుకోవాలని టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ సూచించాడు. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఒకవేళ బుమ్రా అందుబాటులో లేకపోతే.. అతని స్థానాన్ని ఎవరితో భర్తీ చేస్తారు? నెట్స్‌లో ఆకాశ్ దీప్‌ను చూస్తుంటే అతను రిథమ్‌లోకి వచ్చినట్లు అనిపిస్తుంది. ఆకాశ్ దీప్ బౌలింగ్ చూసినప్పుడల్లా నాకు షమీ గుర్తొస్తాడు. అతను షమీ తరహా బౌలర్. ఆకాశ్ దీప్ స్ట్రైట్ సీమ్ డెలివరీలు ఇంగ్లండ్ బ్యాటర్లను ఇబ్బంది పెడుతాయి. ముఖ్యంగా అతని లేట్ మూవ్‌మెంట్ బాల్స్ ఆడలేరు. ఇంగ్లండ్ బ్యాటర్లు దూకుడుగా ఆడాలనుకున్నప్పుడు ఆకాశ్ దీప్ మరింత ప్రమాదకరంగా మారుతాడు. జస్‌ప్రీత్ బుమ్రా ఆడకపోతే అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌కు బదులు ఆకాశ్‌దీప్‌ను ఆడించాలి'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు. ఎడ్జ్‌బాస్టన్ పిచ్ రికార్డ్ కూడా పేస్‌కు అనుకూలంగా ఉండనుంది. తొలి మూడు రోజులు పేసర్లకు సహకరిస్తోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతుంది. ఆఖరి రోజు పిచ్‌పై పగుళ్లు ఏర్పడితే స్పిన్‌కు సహకరిస్తోంది. భారత్ తుది జట్టులో మూడు మార్పులు చేసే అవకాశం ఉంది. పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ స్థానంలో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిని ఆడించనుండగా.. జడేజా స్థానంలో వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగవచ్చు.

## ఇంగ్లాండ్ జట్టులో ఊహించని మార్పులు!



ఆనవాయితీ ప్రకారం మ్యాచ్ కు రెండ్రోజుల ముందుగానే ఇంగ్లాండ్ తమ ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించింది. తొలి టెస్టులో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగుతోంది. అయితే ఇంగ్లాండ్ తాజా నిర్ణయం పలువురిని ఆశ్చర్య పరుస్తోంది. రెండోటెస్టు కోసం ప్రకటించిన స్క్వాడ్ లో ప్రీమియర్ పేసర్ జోఫ్రా ఆర్చర్ పేరును చేర్చడమే దీనికి కారణం. అయితే అందుబాటులో ఉన్న అతడిని రెండో టెస్టులో ఆడించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తను పూర్తి ఫిట్ గా లేడా..? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నిజానికి తొలి టెస్టులో అంతగా అనుభవం లేని పేసర్లతో బరిలోకి దిగి, భారీగా పరుగులను ఇంగ్లాండ్ సమర్పించుకుంది. తొలి వికెట్ ను తొలి ఇన్నింగ్స్ లో తీయడంలో ఇంగ్లాండ్ పేసర్లు తడబడ్డారు. ఈక్రమంలో తొలి ఇన్నింగ్స్ లో 6 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని కూడా భారత్ కు కోల్పోయింది. బ్యాటర్ల పుణ్యామా అని 371 పరుగుల టార్గెట్ ను ఛేదించడంతో ఆ మ్యాచ్ ను ఇంగ్లాండ్ తన ఖాతాలో వేసుకుంది. ఇక రెండో టెస్టుకి ఆర్చర్ అందుబాటులోకి రావడంతో అతడిని కచ్చితంగా ఆడిస్తారని అంతా, అనుకున్నా, తాజాగా అతడిని బెంచ్ కే పరిమితం చేశారు. గత కొంతకాలంగా ఆర్చర్ పలు గాయాలతో ఇబ్బంది పడుతున్నాడు. తొలుత మోచేతి గాయం, ఆ తర్వాత వెన్ను నొప్పితో చాలా కాలం క్రికెట్ కు దూరమయ్యాడు. చాలాకాలం కిందట అంటే 2021 ఫిబ్రవరిలో తను చివరి సారిగా టెస్టు ఆడాడు. దాదాపు నాలుగేళ్లుగా తను సుదీర్ఘ ఫార్మాట్ కు దూరంగా ఉంటున్నాడు. అయితే ఇటీవలే కాస్త ఫిట్ నెస్ సంతరించుకుని, కౌంటీల్లో సస్సెక్స్ తరపున ఆడాడు. అందులో ఫర్వాలేదనిపించాడు. మునుపటి వేగం, లైన్ అండ్ లెంగ్త్ తో ఆకట్టుకున్నాడు. దీంతో అతడిని రెండో టెస్టు స్క్వాడ్ లోకి కూడా తీసుకున్నారు. అయితే తుదిజట్టులో మాత్రం చోటు కల్పించలేదు. తొలి టెస్టులో నెగ్గిన జట్టుతోనే బరిలోకి దిగాలని ఇంగ్లాండ్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తుండటంతో ఎలాంటి మార్పులు లేని జట్టుతో ఇంగ్లీష్ జట్టు ఆడుతోందని తెలుస్తోంది. ఇక ఎడ్జ్ బాస్టన్ లో జరిగే ఈ రెండో టెస్టులో ఇరుజట్లు గెలుపే టార్గెట్ గా బరిలోకి దిగుతున్నాయి. 5 టెస్టుల ఈ సిరీస్ లో 1-0తో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్ ఈ మ్యాచ్ లో గెలిచి, సిరీస్ లో మరింత పట్టు సాధించాలని చూస్తోంది. ఇక ఇండియా ఈ మ్యాచ్ లో నెగ్గి, సిరీస్ సమం చేయాలని భావిస్తోంది.

ఇండియాతో రెండోటెస్టుకు ఇంగ్లాండ్ జట్టు:

బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ డకెట్, జాక్ క్రాలీ, ఒల్లీ పోప్, జో రూట్, హేరీ బ్రూక్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, జోష్ టంగ్, బ్రైడెన్ కార్స్, షోయబ్ బషీర్.

## టి20 పవర్ ప్లేలో సరికొత్త రూల్స్

### బౌలర్లకు అనుకూలంగా కొత్త నిబంధనలు

ప్రస్తుతం క్రికెట్‌లో టి20 ఫార్మాట్ హవా నడుస్తుంది. ఐపీఎల్ రాకతో టి20లకు మరింత క్రేజ్ పెరిగిపోయింది. ఫ్యాన్స్ కూడా టి20లను చూసేందుకు ఎక్కువగా ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఫ్యూచర్‌లో టెస్టు ఫార్మాట్, టి20లకు మాత్రమే ఆదరణ ఉండే అవకాశం ఉంది. వన్డేలు కనుమరుగవ్వడం ఖాయం. ఇక టి20ల్లో జూలై నుంచి కొత్త రూల్స్ రానున్నాయి. ఇందుకు సంబంధించి ఐసీసీ కీలక ప్రకటన చేసింది. టి20ల్లో జూలై నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇందులో పవర్ ప్లేకు సంబంధించిన రూల్స్ అందరినీ ఆశ్చర్యపరిచే అవకాశం ఉంది. బౌలర్లకు అనుకూలంగా ఐసీసీ రూల్స్ ఉన్నాయి. టి20 ఫార్మాట్‌లో పవర్ ప్లే 6 ఓవర్ల పాటు ఉంటుంది. అంటే మొదటి ఆరు ఓవర్లలో 30 గజాల సర్కిల్‌లోనే 9 మంది ప్లేయర్లు ఉండాల్సి ఉంటుంది. ఆ సర్కిల్ బయట కేవలం ఇద్దరు మాత్రమే ఉంటారు. పవర్ ప్లే ముగిసిన తర్వాత 30 గజాల సర్కిల్ బయట 5గురు ప్లేయర్లు ఉంటారు. ఇక వర్షంతో మ్యాచ్ కుదించినపుడు పవర్ ప్లేలో మార్పులు ఉంటాయి. అయితే ఇంతకుముందు ఓవర్ల ప్రకారం కుదించిన పవర్ ప్లే ఉండేది. అయితే ఇకపై అది బంతుల లెక్కన ఉండనుంది. ఉదాహరణకు వర్షం కారణంగా మ్యాచ్ ఇన్నింగ్స్‌కు ఐదు ఓవర్ల పాటు కుదించాల్సి వస్తే.. అప్పుడు పవర్ ప్లే 1.3 ఓవర్లు ఉంటుంది. అంటే 9 బంతులుగతంలోనూ ఇది ఉండేది. అయితే 1.3 ఓవర్లను 2 ఓవర్లకు మార్చేవారు. అయితే ఈసారి కచ్చితత్వం ఉండాలనే ఉద్దేశంతో బంతుల లెక్కన పవర్ ప్లే ఉండనుంది. 5 ఓవర్లకు 1.3 బంతులు పవర్ ప్లే ఉంటుంది. 6 ఓవర్ల ఇన్నింగ్స్‌కు 1.5 ఓవర్లు.. అంటే 11 బంతులు పవర్ ప్లే ఉంటుంది. 7 ఓవర్లకు 2.1 ఓవర్లు.. 8 ఓవర్లకు 2.2 ఓవర్లు.. 9 ఓవర్లకు 2.4 ఓవర్లు.. 10 ఓవర్లకు 3 ఓవర్లు.. 11 ఓవర్లకు 3.2 ఓవర్లు.. 12 ఓవర్లకు 3.4 ఓవర్లు.. 13 ఓవర్లకు 3.5 ఓవర్లు.. 14 ఓవర్లకు 4.1 ఓవర్లు.. 15 ఓవర్లకు 4.3 ఓవర్లు.. 16 ఓవర్లకు 4.5 ఓవర్లు.. 17 ఓవర్లకు 5.1 ఓవర్లు.. 18 ఓవర్లకు 5.2 ఓవర్లు.. 19 ఓవర్లకు 5.4 ఓవర్ల చొప్పున పవర్ ప్లే ఉండనుంది. ఇక వైడ్స్ విషయంలోనూ రూల్స్ మారనున్నాయి. వన్డే, టి20ల్లో బంతి లెగ్ సైడ్ వెళితే చాలు వైడ్ గా ప్రకటిస్తారు. షాట్ ఆడే సమయంలో బ్యాటర్ పక్కకు జరిగినా దానిని పెద్దగా ప్రకటించుకోరు. ఈ క్రమంలో వైడ్ విషయంలో బౌలర్లకు అన్యాయం జరుగుతూ వస్తోంది. ఇకపై బంతిని విడుదల చేసే సమయంలో బ్యాటర్ కాలు ఎక్కడ ఉందనే దానిని బట్టి నిర్ణయం తీసుకుంటారు. ఐపీఎల్‌లో ఇప్పటికే ఈ తరహా రూల్ అమలులో ఉంది. తాజాగా దానినే ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా ఉపయోగించనుంది. ఇక కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ విషయంలోనూ మార్పు ఉండనుంది. గతంలోలాగా ఎవర్ని పడితే వారిని కంకషన్ సబ్ స్టిటూట్‌గా చేసే అవకాశం లేదు. ముందే పేర్లను ఇవ్వాల్సి ఉంటుంది. ఇంపాక్ట్ ప్లేయర్ విషయంలో ఎలా అయితే పేర్లు ఇస్తారో.. కంకషన్ సబ్ స్టిట్యూట్‌కు కూడా ఇవ్వాల్సి ఉంది. ఆటలో ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్న ప్లేయర్లలో ఎవరికైనా తలకు గాయమై ఆడలేని స్థితిలో ఉంటే అప్పుడు కంకషన్ సబ్ స్టిట్యూట్ నుంచి రీప్లేస్ చేస్తారు.



# నేటి సాక్షి

TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..









## తీర్చిదిద్దిన శిల్పంలా మౌని

మౌని రాయ్ పరిచయం అవసరం లేదు. %-%నాగిన్%-% బ్యూటీ %-%గోల్డ్%-% అనే చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టి, అటుపై %-%కేజీఎఫ్%-%లో స్పెషల్ నంబర్ తో సౌత్ లో అడుగుపెట్టింది. మౌని ఇంతకుముందు రణబీర్ %-%బ్రహ్మాస్త్ర%-%లోను తన అతిథి పాత్రతో ఆకట్టుకుంది. ఇక దిశా పటానీతో స్నేహం కారణంగాను మౌని రాయ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు కెరీర్ పరంగా ఫుల్ స్వింగ్‌లో ఉంది. మరోవైపు సోషల్ మీడియాల్లోను మౌని అన్ స్టాపబుల్ గా దూసుకుపోతోంది. ముఖ్యంగా ఇన్ స్టా వేదికగా భారీ ఫాలోయింగ్ ఉన్న తారల్లో ఒకరిగా మౌని పాపులరైంది. తాజాగా ఈ భామ నాచు రంగు ట్రెడిషనల్ దుస్తుల్లో గుబులు రేపుతున్న ఫోటోలు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. స్లీవ్‌లెస్ బ్లౌజ్ .. బ్రాలెట్-స్టైల్ తో మౌని ఇంటర్నెట్ ని కిల్ చేసింది. అయితే తన టోన్డ్ దేహశిరుల్ని కవర్ చేసేందుకు చీర కానీ, దుపట్టా కానీ ఎంతమాత్రం సహకరించలేదు. ఈ కొత్త లుక్ లో మౌని అందచందాలకు యువతరం ఫిదా అయిపోతోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. మౌని ప్రస్తుత కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తదుపరి మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం %-%విశ్వంభర%-%లో ఒక ప్రత్యేక పాటలో కనిపించనుది. ఈ భారీ ఫాంటసీ డ్రామా మూవీని పాన్ ఇండియా మార్కెట్లో రిలీజ్ చేయాలనేది ప్లాన్. జాతీయ అవార్డు గ్రహీత ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



## సన్నీలియోన్ మెరుపులు ఉరుములు'

శృంగార తార సన్నీలియోన్ కొంత కాలంగా నటనా కెరీర్ పరంగా స్తబ్ధుగా ఉన్న సంగతి తెలిసిందే. సరోగసీలో మామ్ అయిన సన్నీలియోన్, తన కిడ్స్ పెంపకం బాధ్యతను నిర్వహిస్తూనే, పలువురు పిల్లలను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సన్నీ - ది బెస్ట్ మామ్! అన్న మంచి పేరు తెచ్చుకుంటోంది. యుక్తవయసులో తన జీవనశైలికి భిన్నమైన లైఫ్ స్టైల్ తన పిల్లలకు ఇవ్వాలని తపిస్తోంది ఈ బాధ్యతాయుతమైన మమ్. మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా సన్నీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇది వెండి తళుకుల గౌన్. సిల్వర్ లైనింగ్ ట్రెంచ్ కోట్ తో ఒక మైమరపు. మెరుపులు మిరుమిట్ల బ్లౌజ్ దానికి సరిపోయే స్కర్ట్ ధరించిన సన్నీలియోన్ ఎంతో అందంగా కనిపిస్తోంది. తన అందాలను ఎలివేట్ చేస్తున్న ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, కాంబినేషన్ లాంగ్ సిల్వర్ కోట్ ని ఎంపిక చేసుకుని మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం సన్నీ స్పెషల్ లుక్ కి సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. %-%సన్నీ కిల్లింగ్ ఎగైన్%-% అంటూ అభిమానులు ఈ ఫోటోలను వైరల్ గా షేర్ చేస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే, సన్నీలియోన్ ప్రస్తుతం ఓ సౌత్ సినిమాలో నటిస్తోంది. తమిళం - తెలుగులో తెరకెక్కుతున్న ఈ చిత్రం పోస్ట్-ప్రొడక్షన్ దశకు చేరుకుంది. టైటిల్ లాంచ్ సహా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది. మరోవైపు సన్నీ లియోన్ హాలీవుడ్‌లో అరంగేట్రం చేయనుందని సమాచారం. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రంలో సన్నీ ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక సైనికురాలిగా కనిపిస్తుంది. ఇప్పటికే సెట్స్ నుంచి కొన్ని ఫోటోలు లీకయ్యాయి. సైనిక దుస్తులు ధరించి, ఆయుధం పట్టుకుని వార్ జోన్‌లో తీవ్ర పరిస్థితుల్లో సన్నీ కనిపిస్తోంది.

## అల్లు అర్జున్ అంటే పడి చస్తోంది

భారతీయ డ్యాన్సింగ్ ప్రతిభ సరిహద్దులు దాటి ఆకర్షిస్తోంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి స్టార్లకు ప్రపంచవ్యాప్తంగా ఫాలోవర్స్ ఉన్నారు. ఇప్పుడు అల్లు అర్జున్ అంటే పడి చచ్చే ఒక అమెరికన్ డ్యాన్సింగ్ క్వీన్ గురించి పరిచయం చేయాలి. ఆమె పేరు లారెన్ గాట్లీబ్. అమెరికన్ నృత్యకారిణి.. 2006లో –సో యు థింక్ యు కెన్ డ్యాన్స్%-% 2వ సీజన్‌లో కొరియోగ్రాఫర్ టైస్ డియోరియోకు సహాయం చేసింది. మరుసటి సంవత్సరం లారెన్ ఇదే షోలో పాల్గొని టాప్ 6 ప్రదర్శనకారులలో ఒకరిగా నిలిచింది. అంతర్జాతీయ పాప్ స్టార్స్ రిహన్న, మరియా కారీ, బ్రిట్నీ స్పియర్స్, షకీరా, సీన్ కింగ్‌స్టన్, క్యారీ అండర్‌వుడ్, విల్లో స్మిత్, ఎన్రిక్ ఇగ్లేసియాస్ వంటి కళాకారులతో కలిసి ప్రదర్శన ఇచ్చింది. ఆమె గ్లీ, హన్నా మోంటానా: ది మూవీ, బ్రింగ్ ఇట్ ఆన్: ఫైట్ టు ది ఫినిష్‌లలో కూడా నృత్యం చేసింది.

ఎనీ బాడీ కెన్ డ్యాన్స్%-%తో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. 2013లో ఝలక్ దిఖలాజా ఫైనల్‌కు కూడా చేరుకుంది. తరువాత న్యాయమూర్తిగా తిరిగి వచ్చింది. ఇటీవల ఓ సంభాషణలో తనకు అల్లు అర్జున్ అంటే ఎంత ఇష్టమో ఓపెనైంది. అతడితో కలిసి డ్యాన్సులు చేయాలని, నటించాలనుందని లారెన్ వ్యాఖ్యానించింది. %--%అల్లు అర్జున్ యాక్షన్ అంటే చాలా ఇష్టం. అతడి డ్యాన్స్ అంటే చాలా ఇష్టం. అతడు చాలా కూల్.. కలిసి పని చేయాలని ఉంది%--% అని తెలిపింది. అలాగే హనీసింగ్ తో ఒక పాటలో నర్తించాలని, హృతిక్ తో ఏదో ఒక రోజు వేదికను పంచుకునే సందర్భం వస్తుందని కూడా ఆశాభావం వ్యక్తం చేసింది. హృతిక్ తో కలిసి డ్యాన్స్ చేయడం మ్యాజిక్ అవుతుంది. ఐఫా అవార్డుల ఆఫ్టర్ పార్టీలో తన బర్త్ డే గురించి తెలుసుకుని తనకోసం కేక్ తెచ్చి సెలబ్రేట్ చేసాడని, హృతిక్ నా కోసం పాడాడని కూడా వెల్లడించింది. లారెన్ ఇటీవల జూన్ 11న టస్కానీలో తన దీర్ఘకాల భాగస్వామి టోబియాస్ జోన్స్‌ను వివాహం చేసుకుంది.



## పవన్ షూటింగ్ స్పాట్‌లోకి చిరు ప్రత్యక్షం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడుపు తున్నారు. ప్రస్తుతం పవన్ చేస్తున్న ఈ సినిమాలు ఎప్పుడో విడుదల కావాలి. కాని ఆయన రాజకీయ పనుల వలన డిలే అవుతూ వచ్చాయి. ఇప్పటికే హరి హర వీరమల్లు చిత్ర షూటింగ్ పూర్తి చేయగా,ఈ మూవీని జూలై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పవన్ నటిస్తున్న మరో చిత్రం ఓజీ షూటింగ్ కూడా పూర్తైందని తెలుస్తుంది. సుజీత్ దర్శకత్వంలో యాక్షన్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్‌లో మూవీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఇక పవన్ ఖాతాలో ఉన్న మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నట్టు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. అయితే ఈ మూవీ సెట్‌కి మెగాస్టార్ చిరంజీవి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం రోజు ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టిన చిరంజీవి చిత్రీకరణను దగ్గరుండి వీక్షించారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో బయటకు వచ్చింది. ఇందులో చిరు షూటింగ్ సీన్?ను చూస్తుండగా, పవన్ కల్యాణ్ పక్కనే ఉండడం మనం చూడవచ్చు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా బ్రదర్స్ ఇద్దరు చాలా రోజుల తర్వాత కలిసి కనిపించడంతో ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఈ చిత్రంలో రియల్ లైఫ్ సీన్‌ని హరీష్ ఎ÷–లాన్ చేసినట్టు సమాచారం. పవన్ కల్యాణ్? ఆ మధ్య ఓ సందర్భంలో కారు రూఫ్?పై కూర్చొని ప్రయాణించడం మనం చూశాం. ఆయన కారు టాప్?పై కూర్చొని వెళుతుండగా, కారుకు ఇరువైపులా సెక్యూరిటీ, వెనకాల బైకులపై అభిమానులు వెళ్లారు. ఈ వీడియో అప్పట్లో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. ఇప్పుడు ఈ సీన్‌ని రీ క్రియేట్ చేసి సినిమాలో పెట్టనున్నాడట హరీష్ శంకర్. ఒకవేళ ఈ సీన్ సినిమాలో ఉంటే, థియేటర్లలో ఫుల్ విజిల్స్ పడడం పక్కా అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు.



## రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రం

### గ్రామీణ నేపథ్యంలో కొత్తపల్లిలో ఒకప్పుడు

ప్రస్తుతం వైవిధ్యమైన కథలతో ప్రయోగాలు చేస్తున్న రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సినిమా పేరే ఆసక్తికరంగా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అని పెట్టారు. గ్రామీణ నేపథ్యం తో సాగే ఈ భావోద్వేగ కథ వెనక సున్నితమైన సామాజిక సందేశం కూడా ఉంది. ఈ చిత్రానికి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' వంటి చిన్న సినిమాలతో పెద్ద సెన్సిబుల్ హిట్స్ అందించిన ప్రవీణ, ఈసారి మరింత లోతైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కథలో గ్రామీణ యువకుడు తన జీవితంలో ఎదురైన ఓ అనూహ్య సంఘటన, తరువాత ఎదుర్కొన్న ప్రయాణాన్ని చూపించ నుంది. మారుతున్న సమాజంలో గ్రామీణ సంస్కృతి, విలువలు, సంబంధాలు ఎలా మాయమవుతున్నాయనే విషయాన్ని ఈ చిత్రం లోతుగా చూపనుంది. కాగా ఈ మూవీలో రానా, పూర్తి గ్రామీణ గెటప్‌లో కనిపించనున్నాడు. ఇప్పటి వరకు చూడని ఓ మెలోడ్రామా టిక్, ఎమోషనల్ కోణంలో రానా నటనను ఈ సినిమాలో చూడబోతున్నాం. మేకర్స్ చెబుతున్న దానివల్ల ఇది రానా కెరీర్‌లో కొత్త మలుపు కావొచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు లాస్ ఏంజిల్స్‌కి చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ విజువల్స్ అందిస్తుండగా, ఈ 'కొత్తపల్లిలో ఒకప్పుడు' త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే టైటిల్ పాయింట్, కాన్సెప్ట్ విషయంలో మంచి బజ్ క్రియేట్ అవ్వగా. ఇప్పుడు చూడాల్సిందల్లా ఈ కొత్త ప్రయోగం రానాకు హిట్ అందిస్తుందా లేదా అన్నది.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
బుధవారం
2 జూలై 2025


# లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :**లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, పోస్టల్ వర్కర్స్ డే, చార్టెర్డ అకౌంటెంట్స్ డే లను మంగళవారం ఉత్సాహంగా జరుపుకోబడింది. ఈ సందర్భంగా మూడు ప్రముఖ వృత్తులవారిని క్లబ్ తరపున సన్మానించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి,కార్యదర్శి లయన్ ఎలేటి లక్ష్మారెడ్డి,ఖజానాదారు లయన్ నల్ల గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుంటుక సురేష్, గంద్ర అజేయంధర్ రావు,ఆడెపు మధు,అల్లాడి ప్రవీణ్,ఉష కిరణ్, పోతని ప్రవీణ్,మంచాల జగన్,కుందారపు మహేంధర్, నరేందర్, జలపతి రెడ్డి,గుణాకర్ రెడ్డి,పడాల నారాయణ గౌడ్,రవీంధర్,Ifs సత్యనారాయణ, చౌకి రమేష్,వనపర్తి చంద్రం, కృష్ణ,నాగ భూషణ్, .అనూప్ రావు, IMA President ంగొండ రాజేష్ కట్కం జగదీశ్వర్, గంద్ర అన్వేష్, ముక్క ఇంద్రనీల్ పలువురు క్లబ్ సభ్యులు , డాక్టర్లు ,పోస్టల్ ఉద్యోగులు, చార్టర్డ్ అకౌంటెంట్ పాల్గొన్నారు అధ్యక్షుడు తన ప్రసంగంలో మాట్లాడుతూ "డాక్టర్లు మన ఆరోగ్య రక్షకులు, పోస్టల్ ఉద్యోగులు సమాజాన్ని అనుసంధానించే వారూ, చార్టెర్డ అకౌంటెంట్లు ఆర్థిక వ్యవస్థలో నైతికతను నిలబెట్టేవారు. వీరందరి సేవలు సమాజ అభివృద్ధికి ముఖ్యమైనవి. ఈరోజు వీరిని గౌరవించడం మా లయన్స్ క్లబ్‌కు గౌరవంగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపులో సభ్యులంతా సేవా భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు.

# అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోండి


## కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో నిర్మిస్తున్న భవనాలు, నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని 45 వ వార్డు లోని శివజ్యోతినగర్, ప్రగతి నగర్, అయ్యప్ప కాలని, అంధుల శరణాలయం తదితర ప్రాంతాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులను కార్పొరేటర్ అనీష్ రాయల్, వివిధ శాఖల అధికారులతో కమిషనర్ పరిశీలించారు. శివజ్యోతి నగర్ వద్ద వేసిన కొత్త రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేయడం, మద్యం సేవిస్తున్నారని, రోడ్లలో గుంతలు ఎక్కువగా ఉన్నాయి పూడ్చాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల సాయంతో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించి నోటీసులు ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రగతి నగర్, అయ్యప్ప కాలనీల్లో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డులోని ఓరియన్ హోటల్ నుండి మురుగునీటి కాలువల్లో కలుస్తున్న వ్యర్థాలను అరికట్టి తగు చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసీపీ మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్‌వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన మాట నెరవేర్చాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీలో మాజీ మంత్రి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 31 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ఎన్నికల సమయంలో ప్రజల చేతుల్లో తులం బంగారం చూపించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఆ హామీ ఏమయ్యిందో చెప్పాలి. ఆనాటి ముఖ్యమంత్రి మేనమామ లాంఛనంగా లక్ష రూపాయల చెక్కులు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లక్ష రూపాయి చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి. నిబంధనల పేరుతో సామాన్య ప్రజల కలలు చెదగకూడదు," అని ఎమ్మెల్యే విమర్శించారు. "రూపాయి రూపాయి దాచుకుని ఆడపిల్ల పెళ్లి చేసే తల్లిదండ్రులు ప్రభుత్వానికి ఎదురుచూస్తుంటే, వారిని నిరాశపరచడం దుర్మార్గం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే, మాట నిలబెట్టుకోవడమే అసలైన పాలన," అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసాని సురేందర్ రెడ్డి, గంగాపురం లక్ష్మినర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు కాకి దశరథ ముదిరాజ్, ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లచ్చ నాయక్,నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు రామకృష్ణ రెడ్డి,శ్రీనివాస్,గోపాల్ రెడ్డి,నరేందర్ గౌడ్, చంద్రశేఖర్, భూపాల్ రెడ్డి, జంగయ్య, మస్కు బాబు, సదానంద్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు ఇందిరా దేవేందర్, సురేష్, రాములు, మాజీ డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి, దేవీలాల్ నాయక్, పారిజాతం, యూత్ వింగ్ ,ఎస్సీ సెల్,సోషల్ మీడియా, మైనారిటీ,కార్మిక, స్పోర్ట్స్ విభాగం అధ్యక్షులు తాళ్ల కార్తీక్, సామయ్య ,దీక్షిత్ రెడ్డి, మహ్మద్ అలీ,నవీన్ కుమార్, వెంకటేష్ పార్టీ నాయకులు సురసాని సుదర్శన్ రెడ్డి,శంకరి తిరుపతయ్య, తేజ నాయక్, అంజయ్య, వెంకటేష్ గౌడ్ , నర్సింహా, రామకృష, ఉదయ్, హనుమంత్ రెడ్డి, కృష్ణ రెడ్డి, అశోక్, అరుణ్, గణేష్ గౌడ్, వినోద్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేద్దాం

## బక్కని రవి మాదిగ



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మాణిక్య మ్మగూడ గ్రామంలో...జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి.కులాలుగా చైతన్యం కావాలి – సమూహంగా ఏకం కావాలి.ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు. జాతిని నడిపించాం.. గెలిపించాం ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దాం.ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అన్నారు మహేశ్వరం మండల పరిధిలోని మాణిక్య మ్మగూడ గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మాజీ అధ్యక్షుడు జంగన్న మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఎమ్మార్పీఎస్,మాణిక్యమ్మగూడ గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: జెన్నపల్లి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు:- వడ్డేమోను ప్రవీణ్ మాదిగ ప్రధాన కార్యదర్శి:వడ్డేమోను అనిల్ మాదిగ అధికార ప్రతినిధి: జెన్నేపల్లి ప్రవీణ్ మాదిగ కార్యదర్శి:- మధు ప్రశాంత్ మాదిగ,ప్రచార కార్యదర్శి: జెన్నపల్లి మణికంఠ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షులు :- జెన్నపల్లి ప్రశాంత్ మాదిగ,ఉపాధ్యక్షులు:- ఎర్ర రవికాంత్ మాదిగ,అధికార ప్రతినిధి: మధు కళ్యాణ్ ఎంఎస్పి గ్రామ కమిటీ అధ్యక్షులు:- జెన్నపల్లి యాదయ్య మాదిగ ఉపాధ్యక్షులు: మేటి కుమార్ మాదిగ మరియు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జెన్నపల్లి జంగయ్య మాదిగ, వడ్డేమోను దావీద్ మాదిగ, జెన్నపల్లి రాజు మాదిగ, వడ్డేమోను ప్రదీప్ మాదిగ, వడ్డేమోను ప్రవీణ్ మాదిగ, జెన్నపల్లి మహేందర్ మాదిగ, జుట్టు యాదయ్య మాదిగ , జెన్నపల్లి శ్రీధర్ మాదిగ, జెన్నపల్లి కృష్ణ మాదిగ, జెన్నపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.డి ఇంతియాజ్ సేవలు ప్రశంసనీయం



**నేటి సాక్షి , జిన్నారం:** బొల్లారం మున్సిపాలిటీ: డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్'గా గతంలో సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఎం.డి ఇంతియాజ్ అహ్మద్ గారి వీడ్కోలు సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ. బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎండి ఇంతియాజ్ అహ్మద్ అందించిన సేవలను కొనియాడారు. విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మున్సిపల్ నాయకులు చక్రపాణి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన నీటి ఉధృతి

## 6 షెటర్లు తెరిచి నీటి విడుదల



**నేటి సాక్షి, దేవరకద్ర జూలై 01 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు జూరాలలో మంగళవారం నీటి ఉధృతి బాగా తగ్గింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడం తగ్గుముఖం పడడంతో నీటి ఉధృతి ప్రాజెక్టులో తగ్గింది. దీంతో ప్రాజెక్టు కేవలం 6 షెటర్లను మాత్రమే తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. అలాగే ప్రాజెక్టు నుండి కోయిల్ సాగర్ కు కృష్ణాజలాలు నీటి సరఫరా కొనసాగుతుంది. ప్రాజెక్టు షెటర్లు తెరవడంతో జిల్లా మూలాల నుండి పర్యాటకులు జూరాలను చూడటానికి పెద్ద ఎత్తున ప్రాజెక్టు వద్దకు తరలివస్తున్నారు.

# జలకళ సంతరించుకుంటున్న ప్రాజెక్టు



**నేటి సాక్షి,దేవరకద్ర, జులై 01 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ భారీ నీటిపారుదల ప్రాజెక్టులో మంగళవారం నీటిమట్టం 20.,6 ఫీట్లకు చేరింది. గత కొన్ని రోజులుగా జూరాల నుండి కృష్ణా జలాలను కోయిల్ సాగర్ కు తరలిస్తుండడంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కృష్ణా జలాలు తరలిస్తుండటంతతో కోయిల్ సాగర్ కు జలకళ వచ్చింది. దీంతో వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు కోయిల్ సాగర్ ను చూడడానికి ప్రాజెక్టు వద్దకు తరలివస్తున్నారు. దీంతో ప్రాజెక్టు నీటితో కలకళలాడుతుంది.

# డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తా



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 1 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. సంబంధిత శాఖ అధికారులు నెలలు గడుస్తున్న పట్టించుకోవడం లేదంటూ చెత్తను చూసిన జనాలు విమర్శిస్తున్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు దుకాణదారులు ముందు ఉన్న డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు వాసన వెదజల్లుతుందని చూసిన జనాలు వాపోతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న డ్రైనేజీలలో శుభ్రత కార్యక్రమాలను చేపట్టాలని ప్రజలు జిల్లా స్థాయి అధికారులను కోరుతున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మృతురాలి కుటుంబ సభ్యులు పరామర్శించిన ..



**నేటి సాక్షి దేవరకద్ర జూలై 1 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండలం రేకులంపల్లిలో మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్త అరవింద్ కుమార్ రెడ్డి పరామర్శించారు. గ్రామంలో బలిజ శరణమ్మ మృతి చెందారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న అరవింద్ కుమార్ రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడక నా కొనసాగుతున్న నిర్మాణం పనులు



**నేటి సాక్షి నారాయణపేట, జులై 1 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంది పల్లి గ్రామంలో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈ భవనం నిర్మాణ పనులకు రూ, 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. సంవత్సరాలు గడుస్తున్న సంబంధిత శాఖ అధికారులు మంది పల్లి గ్రామ ప్రజలు అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి నత్తనడకన కొనసాగుతున్న త్వరలోనే పూర్తిచేయాలని మంది పల్లి గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# పుంజుకుంటున్న సిపిఐ

## జెడ్పిటిసి బరిలో సిపిఐ




**నేటిసాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ రోజు రోజుకు పుంజుకుంటుంది. సిపిఐ మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇస్తూ తనదైన శైలిలో పార్టీని ముందుకు నడిపిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా పట్టు సాధించాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ వచ్చే ఎన్నికల్లో జెడ్పిటిసి బరిలో సిపిఐ పార్టీ ఉంటుందని కార్యకర్తలు పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పుస్తకాల రూమ్ సీజ్

## ఎంఈఓ బాలు నాయక్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ఎస్ఆర్ డిజి ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్ట్, టై వంటివి అమ్ముతున్నారని సమాచారం అందుకున్న మండల విద్యార్థికారి బాలు నాయక్ మంగళవారం పాఠశాలకు చేరుకొని నిర్ధారణ చేసుకొని పాఠశాలలో ఉన్న పుస్తకాల రూమ్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్ట్స్ అమ్మకాలు జరిపితే, ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని, ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఫీజ్ ల వివరాలు నోటీస్ బోర్డ్ లో పొందుపర్చాలని ఆదేశించారు.

# పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం-పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి, నారాయణపేట జులై 1 :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ జులై 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.



# దక్షతకు మారుపేరు ఏపీ సీఎం చంద్రబాబు

## పింఛన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) చిత్తూరు :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సూపరిపాలనకు తొలి అడుగేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేసి, ప్రశంస లందుకుంటోందని వారు తెలిపారు. అందుకే మాది ప్రజల మెచ్చిన మంచి ప్రభుత్వమన్నారు. మంగళవారం చిత్తూరులోని సి యం కె రోడ్డు, కె.ఆర్. పల్లిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. పాల్గొన్నారు. వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం.., ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే



గురజాల మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేవ-ఎమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగడం శుభపరిణామం అన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి..,, ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిని వృద్ధిరేటును సాధించడం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజలు

## మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు

**నేటి సాక్షి, నారాయణపేట జులై 1 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో పాడి ,పశు సంవర్ధక, డెయిరీ , క్రీడా, యువజన శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సోమవారం పెద్ద ఎత్తున ప్రారంభమైనట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏ రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మక్తల్ మున్సిపాలిటీకి 291 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా... సోమవారం వరకు దాదాపుగా అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గుపోసుకుని సంబంధిత అధికారులు ఆయా అవార్డుల నాయకుల సమక్షంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా తమకు ఎలాంటి ఇంటికి సంబంధించి లబ్ధి చేకూరలేదని. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని..



తిరిగి తాజాగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పశు సంవర్ధక పాడి క్రీడా యోజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినందుకు జీవితాంతం తామ రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఆయా అవార్డుల నేతలు లబ్ధిదారులు మున్సిపల్ , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయండి

## కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా అధికారులు వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల



నిర్మాణాలు ప్రారంభించ లేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూ-ర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవత బోనాల పండుగ

**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 1, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మైసమ్మ దేవత బోనాల పండుగ వేడుకలను నిర్వహించారు. మరికల్ పట్టణంలో ప్రతి వార్డు ప్రజలు అమ్మవారి కి మట్టి కుండలు, వేపాకులు పాలలతో శ్రీశ్రీశ్రీ మైసమ్మ దేవతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రజలు మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం మరికల్ మండల కేంద్రంలో మరికల్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవత బోనాలతో పూజా కార్యక్రమాల ను నిర్వహించడం జరుగుతుంది. బోనం కుండ తో మరికల్ గ్రామంలోని మైసమ్మ దేవత వద్దకు భారీ ర్యాలీ పాల్గొని అమ్మవారికి ప్రజలు పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ బోనాల పండగ కార్యక్రమంలో పోతురాజు వేషధారణతో యువకులు



అందరినీ ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సూర్య మోహన్ రెడ్డి, వీర బసంత్ కుమార్, గొల్ల కృష్ణయ్య, కే కృష్ణయ్య, జోగు రామస్వామి, కానుగంటి నారాయణ, హరీష్ కుమార్, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, పెంట మీది రాఘవేంద్ర, గోవర్ధన్, చెన్నయ్య, సురిటి చంద్రశేఖర్, మంగలి వేణుగోపాల్, ఎల్. రాములు, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, కేడి ఆర్, తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
2 జూలై 2025


# రామచందర్ రావు నీ సన్మానించిన శ్రీరాముల యాదవ్

### బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ని ఘనంగా సత్కరించిన శ్రీరాములు అందెల

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** తెలంగాణ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణం 2025లో భాగంగా రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లోని వేదా కన్వెన్షన్ హాల్లో తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడి ప్రకటన మహోత్సవంలో కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రివర్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల పరిశీలకురాలు శోభా కరంద్లాజే, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , బండి సంజయ్, జాతీయ ఓబీసీ మోర్చా నాయకులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ , డీకే అరుణమ్మ , తెలంగాణ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, తెలంగాణ బిజెపి ఇన్చార్జి అభయ్ పటేల్ జి, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్




గౌడ్ మరియు రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అభిమానుల అభిమానులు అందరి సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావుని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుని ఘనంగా సత్కరించారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 1 :** ఆసిఫాబాద్ జిల్లాలో ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.జులై 01 వ తేదీ నుంచి జులై 31 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయి, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి జులై 01 వ తేదీ నుండి జులై 31వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారు ఈ రోజు ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు.చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30



పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్. మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో మంగళవారం "డాక్టర్స్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమనికి ముఖ్య అతిధిగా డా.డిప్యూటీ డిఎంహెచ్ఓ కేస రవి విచ్చేశారు. ఈ సందర్భంగా డా. మునీర్, డాక్టర్స్ కు చిరు సన్మానం చేసి, వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ డాక్టర్. జె.రాజు మాట్లాడుతూ, 'డాక్టర్స్ డే' విశిష్టతను తెలియజేస్తూ, ప్రతి వైద్యులు కూడా వైద్యంతో పాటు, సమాజానికి ఎంతో కొంత సేవ చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ఇంటూరు శ్రీనివాస్ రెడ్డి, బాలాజీ, తులసీరామ్ ముస్తాక్ అహ్మద్, విజేందర్, నాగు, బసవ పున్నారావు, రోహిత్, చక్రవర్తి, మోఈజ్, రఫీ, శ్రీనివాసరాజు, చక్రవర్తి నాగేశ్వరరావ్, మహేష్ కుమార్, నాగు నాయక్, వికాస్, జాఫర్, ఝాన్సీ లక్ష్మీబాయి, స్వాతి,




భవాని రెడ్డి, వహీదా బేగం, జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ అహ్మద్, కార్యదర్శి తాజ్ బాబా, కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోలు యాదగిరి, మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పేద రైతులకు పంచాలి

- ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిని కఠినంగా శిక్షించాలి
- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల వ్యాప్తంగా గతంలో ఉన్న ప్రభుత్వ భూమి నేడు కనుమరుగు ఐనదని, వెంటనే ఆ భూములను ఆక్రమించిన భూస్వాములను ప్రభుత్వ రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని పేద రైతులకు పంపిణి చేయాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తో కలిసి స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, భూభారతి



చట్టం ద్వారా పేదలకు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, సీనియర్ సిపిఐ నాయకులు జమ్ముల కోటయ్య కార్యవర్గ సభ్యులు పేరుపొంగు లక్ష్మయ్య పోలేపల్లి సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లో విద్యార్థులకు వసతులు కల్పించాం

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**నేటి సాక్షి, మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్తలో ఉన్నందున అక్కడి విద్యార్థులకు తగిన వసతులు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ ఉన్నంత పాఠశాల శిథిలావస్తలో ఉన్నందున జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన కూల్చివేత పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.మంగళవారం రోజున పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులకు తాత్కాలికంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అకామిడేషన్ ఏర్పాట్లను చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు పదిహేను రోజులలో తాత్కాలికంగా భవన పనులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎమ్మార్వో శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రాంచందర్ రావు

### ఆకుల శ్రీ వాణి నుండి అభినందనలు.



**నేటి సాక్షి ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది ఎన్.రాంచందర్ రావుకి హృదయపూర్వక అభినందనలు!భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అంకితమై, నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేస్తూ ప్రజల మద్దతు సాధించిన ఎన్.రాంచందర్ రావు కి ఈ పదవి దక్కడం అత్యంత గర్వకారణం. ఈ సందర్భంగా పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న సరూర్నగర్ కార్పొరేటర్ శ్రీమతి ఆకుల వాణి ని ప్రత్యేకంగా అభినందించాలి.ఆమె కృషి, క్రమశిక్షణ, ప్రజలతో నిత్యం ఉండి సమస్యల పరిష్కారానికి అంకితమైన విధానం బీజేపీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.ఈ నాయకత్వంలో రాబోయే 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని మా విశ్వాసం.శుభాకాంక్షలతో ఆకుల శ్రీ వాణి కార్పొరేటర్ సరూర్నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ.

# మరమ్మతులు చేయించండి

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 1 :** కర్జవెల్లి నుండి గూడెం వరకు రోడ్డు మరమ్మతులు చేయించాలని కోనేరు కోనప్ప మంగళవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే కలిసి వినతి పత్రం అందజేశారు కర్జవెల్లి నుండి గూడెం వరకు రోడ్డు పూర్తిగా బురదమయం అయిందని ఈ మార్గంలో ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన కలెక్టర్ కు తెలిపారు, గూడెం దిందా చిత్తామా కేతిని శివ పెల్లి కోయపల్లి తదితర గ్రామాలు ప్రజలు ఈ మార్గంలో ప్రయాణించాలి రోడ్డు బుడదమయం కావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు వెంటనే ఈ రోడ్డు మరమ్మతులకు. పనులు పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కలెక్టర్ గారికి కోరినారు

# స్థిరంగా నీటి ఉధృతి



**నేటి సాక్షి, దేవరకద్ర జూలై 01:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు జూరాలలో మంగళవారం నీటి ఉధృతి స్థిరంగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడం తగ్గుముఖం పడడంతో నీటి ఉధృతి ప్రాజెక్టులో తగ్గింది. దీంతో ప్రాజెక్టు కేవలం 9 షెటర్లను మాత్రమే తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. అలాగే ప్రాజెక్టు నుండి కోయిల్ సాగర్ కు కృష్ణాజలాలు నీటి సరఫరా కొనసాగుతుంది. ప్రాజెక్టు షెటర్లు తెరవడంతో జిల్లా మూలాల నుండి పర్యాటకులు జూరాలను చూడటానికి పెద్ద ఎత్తున ప్రాజెక్టు వద్దకు తరలివస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్టల్ డే



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నేరువరం ఆధ్వర్యంలో మంగళవారం పోస్టల్ డే మరియు ఫార్మర్స్ డే లను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి జాలి బాల్ రెడ్డి ని మరియు రైతు బొడ్డు బాలయ్య ని శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొలుపుల మోహన్,జీల ఎల్లయ్య ,తెల్ల భాస్కర్, బొడ్డు సునీల్, గంప వెంకన్న, బూర శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలి

- కళ్ళ ముందే కాయలు రాలుతున్నాయి
- రైతుల కళ్ళలో కన్నీరు కారుతున్నాయి
- మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** ధరలు లేక తోటల్లోనే వదిలేయడం.. పీకిన కాయలు అమ్ముడు పోక రోడ్లపైనే పారేయడం వంటి గడ్డు పరిస్థితులను ఎన్నడూ చూడలేదు మామిడికికనీసమద్దతు ధర ప్రకటించి అందరి రైతుల కొనుగోళ్లు చేయాలి ఈ ఏడాదిలో టమోటా, కర్బూజా, దోస,నేరేడు తదితర పంటలకు ధరలే లేవు..వరి, వేరుశనగ ల ధరలూ ఆశాజనకంగా లేకపోవడం బాధాకరం ఎకరా మామిడి కి రూ 20 వేలు పరిహారం అందించాలి రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడుగా..అండగా నిలుస్తుంది సంబేపల్లె మండలం గుట్టికుంట్లగ్రామంలో ధరలు లేక కాయలు కోయకుండా వదిలేసిన మామిడి తోటలను పరిశీలించి, **రైతుల బాధలు తెలుసుకుని , ధైర్యం చెప్పిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.**

మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సంబేపల్లె మండలం గుట్టికుంట్ల గ్రామ పరిధిలో సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి,రైతు క్రిష్ణారెడ్డి లకు చెందిన మామిడి తోటలను శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. ధరలు లేక చెట్లలోనే తోతాపురి, నీలం తదితర కాయలు అలాగే వది లేయడంతో కాయలు మాగి నేలరాలాయి. .కొన్ని చెట్లలోనే ఉండి రాలేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితులనుచూసి ఆయన చలించారు. తోతాపురి మామిడి కాయ ధరలు కిలోకు రూ 4 ఇవ్వక తోటల్లోనే రైతులు వదిలేస్తుండడం బాధాకరమన్నారు. కాయలను పీకి మార్కెట్ లకు తరలించినా కోతల కూలీలు, రవాణా ఖర్చులకు కూడా మిగలడం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఎకరా మామిడి చెట్లకు రూ 2500/- చొప్పున ఇన్స్యూరెన్స్ కట్టించుకున్నారని, కానీ రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వడం లేదన్నారు. మామిడి రైతులకు ఎకరాకు రూ 20 వేలు పరిహారం తక్షణం చెల్లించి, శాశ్విత పరిష్కారం చూపాలన్నారు. వేరుశనగ, వరి, టమోటా, కర్బూజ,దోస తదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు

**ప్రతి మండల కేంద్రంలో మామిడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి**

ప్రతి మండల కేంద్రంలో మామిడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దళారీ వ్యవస్థను పూర్తిగా రూపు మాపాలన్నారు. గుజ్జు పరిశ్రమను నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జూలై మొదటి వారం మొదలైందని, వర్షాలు కురవడం లేదని, వ్యవసాయపు బోర్లు అడు గంటుతున్నాయని, ఇక మామిడి చెట్లకు ట్యాంకర్ల ద్వారా నీటిని రవాణా చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ హయాంల లో మామిడి రైతులకు మేలు జరిగిందన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఉచితంగా మామిడి మొక్కలు అందించి, 90 శాతం డ్రిప్ ఇవ్వడంతో రాయచోటి నియోజక వర్గంలో 20 వేల ఎకరాల మామిడి తోటలును రైతులు వేసుకున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో పాలుకు కూడా గిట్టుబాటు ధర లేదన్నారు. గత కొంత కాలంగా వరి, వేరుశనగ, టమోటా, ఖర్భూజ, దోస తదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. త్వరలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాలెం వచ్చి మామిడి రైతుల కష్టాలను తెలుసుకోనున్నారన్నారు.రాను రాబోయే రోజుల్లో జగన్ అధికారంలోకి వచ్చి, అప్పుడు కూడా మామిడికి ధరలు లేకున్నా ఉంటే కిలో మామిడ ి ని రూ 10- రూ 15 మధ్యలో ప్రభుత్వమే కొనేలా చర్యలు తీసు కుంటా మన్నారు. మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబారెడ్డి,సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, అన్నారెడ్డి, రాయచోటి మండల లీగల్ సెల్ మాజీ సభ్యుడు యర్రపు రెడ్డి విశ్వనాథ రెడ్డి, చిట్టి శివారెడ్డి, మాజీ సర్పంచ్ సిద్దారెడ్డి, అమర నాథ రెడ్డి, అనీల్ రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి,యర్రపు రెడ్డి బ్రహ్మానంద రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, శేఖర్, మోటకట్ల జె సీబీ ప్రతాప్ రెడ్డి, వినాయక చికెన్ సెంటర్ పవన్ కుమార్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి,వాయల్పాటి ఆనంద కుమార్ రెడ్డి,భూషణ్, మాధవరం రమేష్ రెడ్డి, నాని బార్ సిద్దారెడ్డి, రమణా రెడ్డి, పర్వత, శ్రీనివాసులు రెడ్డి, నాగిరెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం

**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ....మీడియా బ్లేమ్ గేమ్, జర్నలిజం ముసుగులో బ్రోకరిజం తెలంగాణ ఆత్మ గౌరవాన్నే సవాల్ చేసేలా విషపు రాతలు ఆంధ్రా పత్రికలు, టీవీల టార్గెట్ బీఆర్ఎస్ కేసీఆర్ ఫ్యామిలీ ఎల్లో మీడియా గేమ్ షోకు రేవంత్ ,చంద్రబాబులే స్పాన్సర్స్ తెలంగాణ విధ్వంసానిక రేవంత్ రెడ్డి, చంద్రబాబుల జాయింట్ ఆపరేషన్ పచ్చ మీడియా ,బీజేపీలు కూడా తెలంగాణ వ్యతిరేక కుట్రలో భాగస్వాములే రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే కేటీఆర్ పై దుష్ప్రచారం కేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా ఆంధ్రోళ్ల పేపర్లు, టీవీల్లో పచ్చి అబద్ధాలు అన్నం పెడుతున్న పురిటి గడ్డకే సున్నం పెడుతున్న కాంగ్రెస్ రాక్షస సంతతి తెలంగాణకు భస్మాసుర హస్తం, ఆంధ్రాకు అభయ హస్తం బీఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం, తెలంగాణను నిలబెడతాం కేసీఆర్ ఫ్యామిలీ, బీఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తరిమికొడతం అన్నారు

# ఇబ్రహీం మరణం పార్టీకి తీరని లోటు

**నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్ర బీఆర్ఎస్ పార్టీ నాయకుడు టీంగిరికారి. నరేందర్ తండ్రి టీంగిరికారి ఇబ్రహీం మరణ వార్త స్థానిక నాయకులతో తెలుసుకున్న సబితమ్మ మహేశ్వరం గ్రామం చేరుకుని ఇబ్రహీం చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్, స్వర్ణగంటి ఆనందం, మునగపాటి నవీన్, కర్నాటి మనోహర్, నిమ్మగూడెం సుధీర్, కాడమోని ప్రభాకర్, బాలయ్య,మిద్దింటి యాదగిరి, ఆకుల వీరిబాబు, సున్నం కృష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు..

# బీజేపీ నాయకుల పరామర్శ



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని పోతారం (రెడ్డికుంట పల్లి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మానాల రవి గారి అమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.వీరి వెంట బీజేపీ బెజ్జంకి మండల అధ్యక్షులు కొలిపాక రాజు, మండల నాయకులు బుర్ర మల్లేశం గౌడ్, తూముల రమేష్, దారం సత్తిరెడ్డి, ఒగ్గు కనకయ్య కలరు.

# ఉచిత కంటి వైద్య శిబిరం




**నేటిసాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాల ముందు మంగళవారం రేకుర్తి కంటి ఆస్పత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నేరువరం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి ఉచిత బస్సులో తీసుకువెళ్లారు. వారికి కంటి ఆపరేషన్ చేసిన తర్వాత మళ్లీ గురువారం రోజున గన్నేరువరానికి ఉచిత బస్సులోనే ఇంటికి పంపిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొలుపుల మోహన్, బొడ్డు సునీల్, గంప వెంకన్న, మాధవరావు, బూర శ్రీనివాస్, తేళ్ల భాస్కర్, జీల ఎల్లయ్య, ఆర్.ఎం.పి డాక్టర్ శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి స్వామి దేవస్థానంలో లక్ష పుష్పార్చన

**రెండు రోజులపాటు పూజలు**



**నేటి సాక్షి,దేవరకద్ర జులై 1:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో ఈనెల 6,7 తేదీలలో లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఆషాడ శుద్ధ శయనేకాదశి (తొలి ఏకాదశి) పర్వదిన వేడుకలను పురస్కరించుకొని దేవస్థానంలో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 6న ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 6:30 కు స్వామివారికి, అమ్మవారికి పంచామృతాభిషేకం, 9 గంటలకు విశ్వక్ సేవ, పుణ్య వాచనం, 10 గంటలకు కురుమూర్తి స్వామి వారికి లక్ష పుష్పార్చన,7 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన,8 గంటలకు ప్రదోషకాలం పూజ, 9 గంటలకు తీర్థ ప్రసాద వితరణ, 10 గంటలకు అఖండ భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే ఈనెల 7న ఉదయం 7 గంటలకు శ్రీ స్వామివారికి సహస్రనామార్చన, 9 గంటలకు మహా నివేదన, 9:30 గంటలకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్వామివారికి జరుగు సహస్ర పుష్పార్చన జరిపించ తలచిన భక్తులు రూ.151 రుసుము చెల్లించి వారి గోత్రం పేరు దేవస్థానంలో నమోదు చేయించుకోవాలని వారు కోరారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృప కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

**పురుగు మందులు.ఎరువులు.**
**విత్తనాలు.అమ్మకాలలో డీలర్లు జాగ్రత్తలు**
**పాటించాలి-వ్యవసాయాధికారి కే దామోదర్ రెడ్డి.**



**నేటి సాక్షి, నల్లబెల్లి, జులై0 1:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ ఖరీఫ్ సీజన్లో డీలర్లు తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి రజిత బన్న. ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించగా మండలంలో ఉన్న 35 మంది డీలర్లు హాజరైనారు. ఈ సమావేశానికి తహసిల్దార్ ముప్పు కృష్ణ. సహాయ వ్యవసాయ సంచాలకులు కే. దామోదర్ రెడ్డి . హాజరై డీలర్లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. రైతులకు అమ్మిన ఎరువుల బస్తాల వివరాలు రిజిస్టర్ లో పొందుపరచాలని, రైతుకు ఉన్న వ్యవసాయ భూమికి సరిపడా మాత్రమే విడతల వారీగా పంపిణీ చేయాలని సూచించారు. సీజన్ మొత్తాని కి ఒకేసారి కొనుగోలు చేసుకోకుండా అమ్మకం జరిపేటప్పుడు రైతు వేసే పంట వివరాలు తెలుసుకొని ఆ నెలకు సరిపడా మాత్రమే తీసుకునేటట్లుగా ఒప్పించాల న్నారు. నానో యూరియాను, నానో డీ.ఏ.పీ ని వాడే విధంగా రైతులను ప్రోత్సహించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు కూడా గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా ఈ విషయంపై రైతుల అవగాహన కలిగిస్తున్నారని, అందరం కలిసి నానో ఉత్పత్తులను రైతులు వాడే విధంగా చూడాలని కోరారు. గ్రామాల్లో గ్లైఫోసేట్ అక్రమ మార్గాల్లో నిలువచేసిన, అమ్మిన అట్టి సమాచారాన్ని వెంటనే వ్యవసాయ అధికారులకు అందజేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డీలర్లు ఎవరు కూడా అనుమతి లేకుండా గ్లైఫోసేట్ కొనడం గాని అమ్మడం గాని చేయకూడదని హెచ్చరించారు. డీలర్లు ఎప్పటికప్పుడు తన దగ్గర ఉన్న పురుగుమందుల స్టాకులను పరిశీలిస్తూ డేట్ ఎక్స్పైర్ అయినా స్టాక్ లను వెంటనే వేరు చేసి ప్రత్యేకమైన బాక్సులో వాటిని ఉంచి అట్టి బాక్సు పై డేట్ ఎక్స్పైర్ స్టాక్ అని రాసి రోజు అమ్మే స్టాక్ కు దూరంగా పెట్టాలని, అట్టి స్టాకు వివరాలను డేట్ ఎక్స్పైర్ స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేసి వ్యవసాయ అధికారి తో సర్టిపై చేయించుకోవాలని ఆదేశించారు. మండల తహసిల్దార్ ముప్పుకృష్ణ మాట్లాడుతూ డీలర్లు జిల్లా అధికారుల ఆదేశానుసారం నడుచుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల అమ్మకాలు చేయాలని, ఈ సీజన్లో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు తనిఖీలు చేపడతామని అక్రమాలకు పాల్ప డినట్లు తమ దృష్టికి వస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయ న్నారు. కార్యక్రమంలో, డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# గద్దె గూడెంలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

**వైభవంగా బోనాల ఊరేగింపు**



**నేటి సాక్షి, దేవరకద్ర జూలై 1 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం గద్దె గూడెంలో మంగళవారం గ్రామదేవత పోచమ్మ దేవత బోనాల వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామంలో అమ్మవారి బోనాల వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన బోనం కుండలను తలపై పెట్టుకుని మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా పోచమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. తప్పెట్లు, శివశక్తుల పూనకాల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. అనంతరం బోనం కుండలతో గుడి చుట్టూ మహిళలు ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ రీతిలో అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. బోనాల వేడుక సందర్భంగా అమ్మవారి గుడిని రంగురంగుల విద్యుత్ బల్బులు, మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
2 జూలై 2025


# జులై 9న దేశవ్యాప్తంగా సమ్మె పిలుపు

## కేంద్ర జాతీయ కార్మిక జులై 9న దేశవ్యాప్తంగా సమ్మె పిలుపు

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** కేంద్ర జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జులై 9 దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో ఈరోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద సమ్మె బుక్లెట్స్ ను ఆవిష్కరించి, కార్మికులకు పంపిణీ చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ. నరేంద్ర మోడీ నాయకత్వం లో ని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబి స్తుందని, దేశంలోనే అసంఘటిత రంగ కార్మికుల కు గత తొమ్మిది సంవత్సరాల నుండి కనీస వేతనాలు పెంచకుండ, నిర్లక్ష్యం వహిస్తూ కార్మిక కుటుంబాల కు తీరని ద్రోహం చేస్తుందని దుయ్య బడ్డారు. వెంటనే కనీస వేతనాలు సవరించి,26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఎన్టిపిసి



కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.యూనియన్ నాయకులు దండ రాఘ వరెడ్డి, కాదశి మల్లేష్, జి సంపత్, వి శ్రీనివాస్, ఈ నరేష్, రామస్వామి, ఆర్ సంపత్, ఎం రవి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** నేరాల నియంత్రణతో పాటు, నేరస్థులను పట్టు కోవడంలో పోలీస్ అధికారులు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. జూన్ నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయం లో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై అర్బన్, మున్సిపల్, గ్రామ స్థాయిల్లోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిది లో విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతి వి.పి.ఓ వద్ద, నేరాల నియంత్రణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇక ఉదయం 6 గంటల వరకు పెట్రోలింగ్ కొనసాగించాలని, అలాగే పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది



నిర్వహించాల్సిన విధులపై ముందుగానే స్టేషన్ అధికారులు తెలియజేప్పాల్సి వుంటుందని రోడ్డు ప్రమాదాలకు సంబంధించి అంశం పై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిప్పుడు పోలీస్ అధికారులు సంబంధిత ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో రోడ్డు ప్రమాదాలకు గల కారణలపై క్షేత్ర స్థాయిలో సమీక్ష జరపాలని సిపి తెలిపారు. యువతను రక్షించు కోవడంలో భాగంగా డ్రగ్స్ అలవాటు పడి పోలీసులకు చిక్కిన యువతను పునరావస కేంద్రాలకు తరలించి చికిత్స అందించేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పని సరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో డిసిపిలు షేక్ సలీమా, రాజ మహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, వరంగల్, జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్, అదనపు డిసిపిలు ప్రభాకర్, బోనాల కిషన్‌ఇ రవి, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

## నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు ,పంపిణి

**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిధ; గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను, ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్,



ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లను సన్మానించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ




## నిమ్స్ ఆసుపత్రి డాక్టర్లను సన్మానించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ

**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జూలై 1 :** అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిమ్స్ ఆసుపత్రి పంజాగుట్టలో మంగళవారం ఉదయం నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ నగరి బీరప్ప సీనియర్ ప్రొఫెసర్ డైరెక్టర్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ పద్మ గౌడ్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ ఆస్పత్రి డాక్టర్లకు మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానం ఐ హెచ్ ఆర్ ఓ మెమెంటో( జ్ఞాపిక) ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హీరో సుమన్ , సర్దార్ పాపన్న సినిమా హీరో ట్రస్ట్ చైర్మన్ పంజాల జైహింద్ గౌడ్, మాజీ అధ్యక్షులు అగిరప్ప, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ ఐ హెచ్ ఆర్ వో ప్రధాన కార్యదర్శి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, మాస్టర్ జి, అనురాధ గౌడ్ ముధగోని రామ్మోహన్ గౌడ్ అడ్వకేట్ తీగల రామన్న, ఐ హెచ్ ఆర్ వో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు నరసింహారెడ్డి, కలకొండ సత్యం చారీ మేడ్చల్ జిల్లా ఐ హెచ్ ఆర్ వో అధ్యక్షులు, కార్తీక్ అయ్యర్ ఓ సోషల్ మీడియా ఇంచార్జ్, లింగస్వామి శ్రీనివాస్. పండుగ రేఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవం



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామంలో మంగళవారం ప్రీ-ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల, ఆట వస్తువుల ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రత్యేక అధికారి భాస్కర్ ముఖ్య అతిథిగా, మండల విద్యాధికారి మహతి లక్ష్మీ విశిష్ట అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, గుండారం గ్రామంలోని ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందనీ. త్వరలోనే ఈ పాఠశాలకు కంప్యూటర్లు కూడా కేటాయిస్తాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీ రాములు, హై స్కూల్ హెచ్‌ఎం నాగవేణి, పూర్వ ప్రధానోపాధ్యాయులు రామంచ రవీందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎల్కంటి శ్రీనివాస్ రెడ్డి, ఎలుక దేవయ్య, సాన వేణు తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ కార్మికులకు సన్మానం

## శానిటైజర్ ఆఫీసర్ శీను కార్మికులను సన్మానించారు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో... మున్సిపల్ కార్మికులుగా గత 20 ఏళ్లుగా సేవలందించిన జల్ పల్లి గ్రామానికి చెందిన యంజాల పోచమ్మ.జామ నరసమ్మ. వై అమృత. మంద పెంటయ్య.. వీళ్ళందరికీ వయసు 60 ఏళ్ళు పూర్తి కావడంతో జల్ పల్లి గ్రామం మరాఠా భవన్ లో మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్ శానిటైజర్ ఆఫీసర్ శ్రీను ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు.వై జయమ్మ.ఏ అరుణమ్మ. జామా భూదేవి. వై అండాలు. ఎం పద్మ.వై లలిత. సంధ్య.వై సమంత.జి యాదమ్మ. వై హేమలత. బి సురేష్. జామ బాలకృష్ణ. గణేష్.వై కుమార్.రవి,వై శివకుమార్ మరియు వార్డు ఆఫీసర్ పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన నారాయణరెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 1:** హైదరాబాద్ లోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నెంబర్ 12 వేదా కన్వెన్షన్ హాల్ లో మంగళవారం జరిగిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బిజెపి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి దేవరకద్ర మండలం పెద్ద గోపులాపూర్ కొత్త కాపు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావును నారాయణరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి పాండు రంగారెడ్డి లతో పాటు జిల్లా పదాధికారులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులో పోలీస్ తనిఖీలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ డ్రగ్ కంట్రోల్ టీం అందిన సమాచారం మేరకు మంగళవారం పోలీసులు స్థానిక డ్రగ్ అధికారి కిరణ్ తో రంగశాయి పేట లోని ఆయుష్ మందుల షాపులో విస్తృతమైన తనిఖీలు చేయగా మత్తు కలిగించే ప్రభుత్వ నిషేధిత దగ్గు మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున నిషేధిత దగ్గు మందులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసారు. ఈ తనిఖీల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ మనోజ్, పూర్ణ, నాగరాజు తో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

## దుగ్గొండి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి




**నేటి సాక్షి, దుగ్గొండి ,జూలై0 1:** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్ని బావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ దుగ్గొండి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. వారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు .నాచినపల్లి మాజీ సర్పంచ్ పెండ్యాల మమత రాజు, గుడిమహేశ్వరం, మాజీ సర్పంచ్ ఆడుపా సుధాకర్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు బిఆర్ ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. దుగ్గొండి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే గ్రామాలలో మనం చేసినా అభివృద్దే మనల్ని గెలిపిస్తుంది. కెసిఆర్ ఆశీస్సులతో నేను శాసన సభ్యుడిగ ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే ఈరోజు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నవి. 19 నెలలు గడుస్తున్న గెలిచిన శాసనసభ్యులు ఈ మండల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకు రాలేదు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఈ మండలానికి తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా రైతులకు కోట్లాది రూపాయల పంట నష్టపరిహారం అందించాను. రైతూభరోసా, రుణమాఫీ,బోనస్ లో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది.కేసీఆర్ ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో కోట్లాది రూపాయల నిధులతో గ్రామాలలో శాశ్వత ప్రాతిపాదికన అభివృద్ధి పనులు చేసినం.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్న , ఈ ప్రభుత్వం గ్రామాలకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు. నేను తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారో చెప్పాలి. ఆరు గ్యారెంటీలు 420 హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గ్రామాలలో ప్రజలు నిలదీయాలి.మహిళలకు.యువకులకు, విద్యార్థులకు నిరుద్యోగులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలు అమలు చేసిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ఓట్లు అడగాలి దుగ్గొండి మండల కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ జెండా ఎగరడం పక్కగా అనిపిస్తుంది. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం ప్రజల మధ్యలో పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, ఆకుల శ్రీనివాస్. మండల పార్టీ అధ్యక్షుడు, సుకినే రాజేశ్వరరావు . నియోజకవర్గ యూత్ కన్వీనర్, శానబోయిన రాజకుమార్. మాజీ మార్కెట్ ఛైర్మన్, పిఎసిఎస్ .చైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఖుల్బే ఆర్ఎఫ్‌సిఎల్ యూనిట్ హెడ్‌గా బాధ్యతలు




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రాజీవ్ ఖుల్బే 2025 జూలై 1వ తేదీన రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ RFCL యూనిట్ హెడ్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. హార్కోర్ట్ బట్లర్ టెక్నలాజికల్ ఇనిస్టిట్యూట్ HBTI, కాన్పూర్ నుండి బి.టెక్ (కెమికల్ టెక్నాలజీ ఐజిఎన్ఓయూ, న్యూఢిల్లీ నుండి ఎంబిఏ హ్యూమన్ రిసోర్సెస్ పూర్తి చేసిన ఖుల్బే , సుమారు మూడు దశాబ్దాలకుపైగా ఎరువుల రంగంలో విశిష్టమైన అనుభవాన్ని కలిగి ఉన్నారు. తన కెరీర్‌ను 1988లో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ NFL లో మేనేజ్మెంట్ ట్రైనీగా ప్రారంభించారు. అప్పటి నుంచి ఉత్పత్తి, సాంకేతిక సేవలు మానవ వనరుల శాఖలలో అనేక నాయకత్వ పదవులు నిర్వహించారు. సంక్లిష్టమైన ప్లాంట్ ఆపరేషన్లు ప్రజా కేంద్రిత అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో తన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ఖుల్బే నియామకం RFCL కు వ్యూహాత్మక నాయకత్వం మరియు ఆపరేషనల్ అభివృద్ధిని తీసుకురావడంలో కీలకంగా నిర్ణయించారు. RFCL కుటుంబం రాజీవ్ ఖుల్బే హర్షపూర్వకంగా స్వాగతిస్తూ, నాయకత్వంలో సంస్థ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే ఆకాంక్షతో ఉంది.

# నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 1 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) బుధవారం నియోజకవర్గం లోని ఆయా మండలాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10:30 గంటలకు భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కెవిఎన్ ఫంక్షన్ హాల్ లో మహిళ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. అలాగే 11:30 గంటలకు మద్దిగట్ల స్టేజి నుండి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి నిర్వహిస్తున్న శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 12:00 గంటలకు మద్దిగట్ల గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ పెద్దమ్మ తల్లి, శాకంబరి దేవి మాత కార్యక్రమాలలో పాల్గొంటారు.కావున ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర మండల సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయి కోరారు.

# కరెంట్ కష్టాలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి, రంగాధ మునిపల్లి లో గత కొని రోజుల నుండి విద్యుత్ సరఫరా జరగడం లేదని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. స్థానిక విద్యుత్తు శాఖ, అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం ఏడు గంటల తర్వాత గ్రామంలో బయటకు వెళ్లే పరిస్థితి లేదని వాపోయారు.చుట్టుపక్క గ్రామాల్లో విద్యుత్తి ఉంటుంది ఒక రంగదాముని పల్లి గ్రామంలో మాత్రమే సమస్యగా మారిందని గ్రామ-స్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని వేడుకుంటున్నారు

# పాఠశాల లో పుట్టినరోజు వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం మల్లన్నపెట్ గ్రామానికి చెందిన యువ నాయకుడు అవారి చందు పుట్టినరోజు సంధర్భంగా మల్లన్నపేట్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందరికీ అవారి చందు విద్యార్థులకు ఉపయోగపడే డీక్షనరీలు వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది. ఈ సంధర్భంగా అవారి చందు మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా మా గ్రామం లోని ప్రాథమిక పాఠశాల లో జరుపుకోవడం,పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే నిఘంటువులు, నీళ్ల బాటిల్స్ అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భీమా సత్యం,బండి విజయ్,నస్పూరి రాజన్న, గర్వందా వెంకన్న,బండారి శ్రీనివాస్,గాదం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు మండలకార్యదర్శి పుల్ల అశోక్ పిలుపు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు హసన్ పర్తి మండల కార్యదర్శి పుల్ల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం హసన్ పర్తి లోని పి హెచ్ సి సెంటర్లోని మెడికల్ ఆఫీసర్ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి పుల్లా అశోక్ పాల్గొని మాట్లాడుతూ 2019 లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పని దినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పని చేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయి-వేటీకరణ ఆపి వేయాలని, మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్య మిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలు పని చేయాలనే ఉత్తర్వులు ఉప సంహరించుకోవాలని డిమాండు చేసింది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింప జేయడంతో పాటు నూతన కౌలు చట్టం చేయాలని కోరింది. ఉపాధి హామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000 చెల్లించడంతో పాటు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని కోరారు విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్‌స్కేల్ అమలుకు డిమాండు చేశారు. వీటిపై జూలై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపు నిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆశా కార్యకర్తలు సుంచు రాజేశ్వరి, దామెర నవమణి, మేకల సునీత, రమ, సరిత, శోభ, పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్త



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డా.సుధాకర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాలు,రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్.రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ డే,డ్రాక్టర్ డే సమావేశం సమావేశంలో పాల్గొని ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎమ్, ఎంఎల్ హెచ్ పిలు, పీహెచ్ సీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, లోతట్టు ప్రాంతాలలో ఉన్న గర్భిణీ స్త్రీలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గ్రామాల్లో డ్రై డే ను నిర్వహిస్తూ వైద్య శిబిరాలు నిర్వహించాలని ఏవైనా అనుకోని విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు 108 కు అలాగే పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ఆదేశించారు. డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రు ల్లో మాత్రమే జరిగేలా చూడాలని అర్హులైన వారందరికీ సికిల్ సెల్ అనిమియా టెస్టులు నిర్వహించడం. రోగ నిర్ధారణ అనంతరం కార్డు మరియు మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కమ్యూనిటీ అధికారి కే.వెంకటేశ్వర్, సూపర్ వైజర్ అపరంజి, రాంశెట్టి, బాపు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జట్టి రాజేందర్ కు రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాకతీయ యూనివర్సిటీ నుండి కీలక భూమిక పోషించిన జట్టి రాజేందర్ కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. దూర విద్యా కేంద్రం మాజీ సంచాలకులు ఆచార్య చింతకాయల దినేష్ కుమార్ పర్య వేక్షణలో పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్ ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టు పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి పీహెచ్డీ అందించినట్టు పరీక్షల నియంత్రణాధి కారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామానికి చెందిన జట్టి చంద్రకళ – చేరాలు ల పెద్ద కుమారుడు డాక్టర్ జట్టి రాజేందర్ ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి గా కొనసాగుతున్నారు. మలిదశ ఉద్యమం నుండి అనేక విద్యార్థి సమస్యలపై పోరాటం చేసి పలుమార్లు అరెస్ట్ అయ్యారు. పీహెచ్డీ సాధించిన సందర్భంగా జట్టీ రాజేందర్ ను యూనివర్సిటీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, భారత రాష్ట్ర సమితి నాయకులు అభినందించింది.



# సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేద్దాం



- మనం ప్రజల్లోనే ఉందాం..
- ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొడదాం
- 2029లో పార్టీని మళ్ళీ గెలిపించుకుందాం..
- హర్షం వ్యక్తం చేసిన తెలుగు తమ్ముళ్లు
- టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ,ఎమ్మెల్యే గురజాల

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చిత్తూరు మనం ప్రజల్లోనే ఉందాం.కూటమి ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి ప్రజలకు తెలియజేద్దాం ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొడదాం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేద్దాం.. ఐక్యంగా పనిచేసి,2029 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని మళ్లీ గెలిపించుకుందాం మంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను చైతన్య పరచడంతో పాటు, వారికి దిశా నిర్దేశం చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్.చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, సీనియర్ టీడీపీ నేతల సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత , మాజీ ఎమ్మెల్యే ఏం.యస్ మనోహర్, తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రప్రకాష్, కాజూరి బాలాజీ, కార్పోరేటర్ అశోక్ కుమార్ అబ్బర్వర్లు రాంప్రసాద్ రెడ్డి, శ్రీధర్ వర్మ, సునీల్ కుమార్, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ కోసం పనిచేసిన తెలుగు తమ్ముళ్ళకుబూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులుగా ఎంపిక చేసి.., ఆ వివరాలను షీల్డ్ కవర్లో టీడీపీ అధిష్టానానికి పంపుతున్నట్లు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియజేశారు. పార్టీ ఆదేశాలే తామందరికి సిరోధార్యమని ఉద్ఘాటించారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ క్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, తాను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సహాయ నిధికి 50 లక్షలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ ప్రకటించారు. అలాగే టిడిపి సీనియర్ నేత చంద్ర ప్రకాష్ చిత్తూరు జిల్లా టిడిపి కార్యకర్తల సహాయనిధికి పది లక్షల రూపాయలను ఇస్తున్నట్లు తెలియజేశారు. దీంతో పార్టీ శ్రేణులంతా హర్ష వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల టిడిపి నాయకులు, కార్యకర్తలకు భరోసాని ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తాము టిడిపి చిత్తూరు జిల్లా కార్యకర్తల సహాయ నిధిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇకనుంచి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజల్లోనే ఉండి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరి, కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల ను ప్రజలకు తెలియ జేద్దామంటూ వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన ప్రతి పని గురించి ప్రజలకు తెలియజేద్దామన్నారు. అదే సమయంలో వైకాపా అనుసరిస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టడంతో పాటు, ఆ పార్టీ నిజస్వరూపాన్ని జిల్లా ప్రజలకు తెలియజేయాలన్నారు.

# సిద్ధయ్య కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం


## జనసేన కూటమి నేతలు ఆధ్వర్యంలో చెక్ పంపిణీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి జిల్లాలో చిన్నగొట్టిగల్లు మండలం, దాసరి గూడెం కు చెందిన సిద్ధయ్య ఏప్రిల్ 25వ తేది ఏనుగుల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే.. ఈ విషాద ఘటనపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేయాలని ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా కూడా ట్వీట్ చేశారు. మంగళవారం తిరుపతి ఫారెస్ట్ కార్యాలయంలో అటవీ సంరక్షణ అధికారి వివేక్ ఆధ్వర్యంలో సిద్ధయ్య కుటుంబ సభ్యులకు జనసేన, కూటమి ఎమ్మెల్యే రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ మాట్లాడారు. డిప్యూటీ సిఎం, అటవీశాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసామన్నారు. 72 ఏళ్ల ఆర్.సిద్ధయ్య ఏనుగులు దాడిలో దుర్మరణం పాలవడం తీవ్ర బాధాకరం.. ఏనుగుల దాడులు నుంచి ప్రాణ, పంటల నష్టాన్ని అరికట్టేందుకే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి రాష్ట్రానికి కుంకీ ఏనుగులు తీసుకువచ్చారన్నారు. భవిష్యత్తులో ప్రజలకి వన్యప్రాణుల నుంచి, వన్య ప్రాణులకు ప్రజల నుంచి అవాంఛనీయ పరిస్థితులు రాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారని దేవర మనోహర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు , ఇంచార్జ్ లు కిషోర్, నాని, రూపేష్, మండల నాయకులు జనసేన సాయి, కిరణ్, దొరబాబు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై రౌడీషీట్స్

- నెలవారీ నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని సమస్యలను క్షేత్ర స్థాయి-లో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. మంగళవారం రోజున జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలు పరచడం ద్వార కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందిఅన్నారు. నేరాలను నియంత్రణ లో సీసీ కెమెరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని సీసీ కెమెరాల పనితీరును ప్రతిరోజూ చెక్ చేసుకోవాలని, పనిచేయని సీసీ కెమెరాల గుర్తించి రిపేర్ చేయించాలని సూచించారు. రాబోవు రోజులలో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.గణేష్ ఉత్సవాలు విగ్రహా తయారీ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన విగ్రహా తయారీ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండ చూడాలని, విగ్రహాలు తయారు చేసే క్రమంలో లేదా వాటిని తరలించే క్రమంలో జరిగే ప్రమాదాల గురించి తయారీదారులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా సంబంధిత విద్యుత్ శాఖ వారితో సమావేశం చేసుకుంటూ ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ, అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వారే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి.**

జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ యొక్క సమావేశంలో, డిఎస్పిలు వెంకటరమణ,రఘు చంధర్, రాముల, మరియు DCRB,SB,IT CORE ,CCS, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు,సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,రవి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు, DCRB, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
బుధవారం
2 జూలై 2025


## శేషారెడ్డి మృతి దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నాయుడుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,శేషారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటూ నేడు తుది శ్వాస విడిచారు. మంగళవారం సమాచారం అందుకున్న సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య స్థానిక నాయకులు మరియు వైసీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డితో కలిసి అగ్రహార పేటలోని శేషారెడ్డి నివాసానికి చేరుకొని శేషారెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ క్రమంలో నాయుడుపేట మండల కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు షేక్ షబ్బీర్,పాపారెడ్డి చంద్రా రెడ్డి, సోషల్ మీడియా నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## వేదార్థ్ వడ్లూరిని అభినందించిన ఎంపీ కడియం కావ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** చిన్న వయసులోనే రచయితగా వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కరీంనగర్, హుజురాబాద్ కు చెందిన వేదార్థ్ వడ్లూరి 143 పేజీల స్కోరాబ్: లస్ట్రస్ లవ్ పుస్తకాన్ని రచించి వరల్డ్ బుక్ రికార్డు సాధించారు. మంగళవారం హన్మకొండ ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని ఎంపీ డా.కడియం కావ్య శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే, వేదార్త్ అసాధారణమైన కవితా ప్రతిభను ప్రదర్శించి, ప్రేమ యొక్క సారాన్ని సంగ్రహించి రాయడం గొప్ప విషయం అన్నారు. అతని రచన భావోద్వేగాలు, మానవ సంబంధాల అందాన్ని అన్వేషిస్తుందన్నారు. వేదార్త్ భాషపై పాండిత్యం మరియు పదాలు పాఠకులను మంత్ర ముగ్ధులను చేస్తుందన్నారు. ఇది ఔత్సాహిక కవులు మరియు రచయితలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. జీవితంలో ఇంత చిన్న దశలో కవిత్వం పట్ల వేదార్త్ కు ఉన్న అంకితభావం అతనికి ఇంతటి గుర్తింపును సంపాదించిపెట్టిందని తెలిపారు. భవిష్యత్తులో గొప్ప రచయితగా మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని వేదార్త్ ను ఎంపీ డా.కడియం కావ్య ప్రోత్సహించారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన సెర్ప్ అదనపు సీఈఓ



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హసన్ పర్తి మండల కేంద్రం లోని సంస్కృతి విహార్ లో నూతనంగా నిర్మిస్తున్న హనుమకొండ కాకతీయ జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులను సెర్ప్ అదనపు సీఈఓ కాత్యాయనీ దేవి మంగళవారం పరిశీలించారు. జిల్లా సమాఖ్య భవనాన్ని సందర్శించిన అదనపు సీఈఓ కాత్యాయనీ దేవి నిర్మాణ పనుల గురించి కాంట్రాక్టర్, డిఇ, ఇఇ లను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి, మహిళలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో సెర్ప్ అదనపు సీఈఓ కాత్యాయనీ దేవి, సెర్ప్ ఐబీ డైరెక్టర్ నవీన్ కుమార్, పీఎం రవీందర్ రావు, జిల్లా అదనపు డిఆర్డిఓ బొజ్జ వెంకటేశ్వర్లు, ఏపీఎం లు ప్రభాకర్, కోటేశ్వర్, శాంతి మండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు సీసీ లు అనురాధ, అరుణ, సదానందం, మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



బుధవారం
2 జూలై 2025

# ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజును విమర్శించడం సిగ్గు చేటు

## టిపిసిసి ఉపాధ్యక్షులు ఎస్సీ విభాగం బందెల రాజభద్రయ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** వర్ధన్నపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న శాసన సభ్యులు కేఆర్ నాగరాజుని విమర్శించడం సిగ్గుచేటని బి ఆర్ ఎస్ నాయకులు స్థాయిలు మార్చి విమర్శించడం మానుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎస్సి విభాగం బందెల రాజ భద్రయ్య అన్నారు. వర్ధన్నపేట నియోజక వర్గం ఆరు సార్లు ఎమ్మెల్యే, ఒక్క సారి ఎంపీ అని అంటున్న ఎర్రబెల్లి దయాకర్ రావు, వర్ధన్నపేట నియోజక వర్గంలో ఉన్న దళితుల ను రాజకీయం గా కానీ, ఆర్థికంగా కానీ ఏ ఒక్క దళితున్ని ఏదగనిచ్చారో సమాధానం చెప్పాలనీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం పక్షాన డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పని చేసి ఈ నియోజక వర్గంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీ లకు కొత్త భవనాలను ఇవ్వలేదు, కనీసం సర్పంచ్ లకు నిధులు ఇవ్వని దయాకర్ జనరల్ నియోజక వర్గం పాలకుర్తిలో ఓడి అక్కడ ఉండకుండా ఈ దళిత నియోజక వర్గంలో నీకేమి పని? ఒక్క దళితుడిని రాజకీయంగా ఏదగనిస్తే దొర పెత్తనం ఉండదనే ఏ ఒక్క దళితున్ని రాజకీయంగా ఏదగనివ్వలేదు కె ఆర్ నాగరాజు ఎస్సై నుండి సి పి స్థాయి వరకు ఎదిగిన వ్యక్తి డిపార్ట్మెంట్ లో పని చేసినప్పుడు కేసీఆర్ మెచ్చి ప్రభుత్వం ప్రశంసించింది.నీలా రేషన్ డీలర్ స్థాయి నుండి దొర అనే కార్డ్ తో రాజకీయాలకు వచ్చావు, దొర సహకారం తోనే రాజకీయంగా ఎదగడం జరిగింది. కోనారెడ్డి చెరువు (బారాస) హయాంలో తెగిపోతే గత పదేళ్లుగా పట్టించుకోలేదు ఆనాడు కనీసం అసెంబ్లీ లో మాట్లాడని చరిత్ర మీది. కానీ ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీలో కోనారెడ్డి చెరువు గురించి మాట్లాడి ఎండ వాన, సైతం లెక్క చేయకుండా కోనారెడ్డి చెరువు నుండి రోళ్ళకల్లు వరకు నడిచి సొంత ఖర్చు సాపు చేస్తూ రైతులకు సాగు నీరు అందించిన ఘనత ఎమ్మెల్యే నాగరాజుది. బారాసా వాళ్ళు విమర్శించడం కాదు చేతనైతే సర్పంచ్, ఎంపీటీసీ లుగా గెలుపొందాలి.గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వని చరిత్ర మీది, పది సంవత్సరాలకు ముందు మళ్ళీ ఇప్పుడు రేషన్ కార్డులు, ఇండ్లు ఇస్తున్న చరిత్ర మాది కాంగ్రెస్ పార్టీది. దళిత ఎమ్మెల్యే నాగరాజు ని విమర్శింప చేస్తున్నా దయాకర్ రావు రాబోయే స్థానిక ఎన్నికల్లో దళిత కాలనీలలో తిరుగ నివ్వమని హెచ్చరించారు.

# అక్రమ అరెస్ట్ నిరసన కార్యక్రమాలు

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత కు వివరిస్తున్న కొటాల చంద్రశేఖర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లిక్కర్ కేసులో అక్రమ అరెస్ట్ నిరసనగా చేపట్టిన కార్యక్రమాలను మంగళవారం చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి తాడేపల్లిగూడెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లిక్కర్ కేసులో అక్రమ అరెస్ట్ కు నిరసనగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో అనేక నిరసన కార్యక్రమాలను వివరించారు ఆయన మద్దతుగా నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేసారని తెలిపారు

# జూలై 09 చలో ఇందిరా పార్క్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ జిల్లా క్షయ నివారణ విభాగం ఎన్.టీ.ఈ.పీ.లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గత 2 నెలల వేతనం అనగా మే మరియు జూన్ జీతాలు ఇప్పించాలని, వేతనాలు ఎందుకు ఆగినయో తెలుసుకోవాలని పై అధికారులతో చర్చించి ఇప్పించాలని క్షయ నివారణ ఆఫీసర్ డాక్టర్. ఆచార్య పాత్ర కి వినతిపత్రం ఇచ్చిన ఎన్ టి ఈ పి ఉద్యోగులు. హక్కుల సాధనకై 09 జులై 2025 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉద్యోగులకు పిలుపు ఇచ్చిన ఏఐటీయూసి ఆల్ ట్రేడ్ యూనియన్ ఆఫ్ కాంగ్రెస్ ఎన్.హెచ్.ఎం లో వివిధ బాగాల్లో 78 క్యాడర్స్ లో పని చేస్తున్న ఉద్యోగులను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు హాజరు కావాలన్నారు. ఒక్కరోజు మహాధర్నా హైదరాబాద్ ఇందిరా పార్క్ నిర్వహిస్తున్న సందర్భంలో ఆరోజు ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఆచార్యను ఎన్ టి ఈ పి వరంగల్ జిల్లా ఉద్యోగులు వినతిలో కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ క్షయ వ్యాధి ఉద్యోగులు ఎస్.టి.ఎల్.ఎస్ లు ఏ.రంజిత్, టి.శ్రీధర్, ఎస్.టి.ఎస్.లు అశోక్ , నరేష్ , సుభాషిని, టి.బి.హెచ్.వి. సంకీర్తన మాధవి, డి పి పి ఎం నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

## నగర మేయర్ గుండు సుధారాణి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి నగరంలోని పోతన జంక్షన్, బీట్ బజార్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థ వంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోతన జంక్షన్ ప్రాంతంలో గల 12 మోర్ల జంక్షన్ ను విస్తరించాలని, బీట్ బజార్ లో కల్వర్టు నిర్మించాలని 12 మోరీల వరకు డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. నవీన్ థియేటర్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను మేయర్, కమిషనర్ లు పరిశీలించారు. ఇదే ప్రాంతంలో చేతి పంపు పని చేయడం లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు మరమత్తులు చేయించాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రైన్ ల ఔట్ ఫ్లో బయటకు వెళ్ళేలా చూడాలని, వర్షాకాలం నేపథ్యంలో డ్రైన్ ను ఎప్పటికపుడు క్లీన్ గా ఉంచుతూ వర్షం నీరు సులువుగా వెళ్లిపోయేలా ఉండాలన్నారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా లెవెల్స్ సరి చూడాలని బీట్ బజార్ ప్రాంతంలో డ్రైన్ సమస్యను పరిష్కరించాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ లు శ్రీనివాస్, రవి కుమార్, ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, టిపిఎస్ లు యెర్షాద్, అనిల్, డిఈ రాజ్ కుమార్, ఏఈ లు రాగి శ్రీకాంత్, హబీబ్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ ను రద్దు చేయాలి

## జీఓ 49 రద్దు చేయాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :** తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో వేమనపల్లి మండలంలోని బుయ్యారం గ్రామంలో జీఓ 49 కాఫీల ధగ్నం చేసి నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 మే 30న తాడోబా అందేరి రిజర్వ్ ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కొమురం భీం జిల్లాలోని కాగజ్ నగర్-ఆసిఫాబాద్ పరిధిలో 334 గ్రామాలను పేర్కొంటూ తీసుకొచ్చిన జి.ఓ.నెం.49 కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్" ప్రాజెక్ట్ ను రద్దు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం TAGS జిల్లా ఉపాధ్యక్షురాలు మర్మల మల్లేశ్వరి డిమాండ్ చేశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతం భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉంది.ఆసిఫాబాద్ జిల్లాలో గ్రామ సభ,పెసా లాంటి గిరిజన చట్టాలను అమలు పర్చకుండా.ఈ గ్రామాల్లో ఎలాంటి సభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయలు తీసుకోకుండా జీఓ 49 తీసుకురావడాన్ని తీవ్రం వ్యతిరేకిస్తున్నామని తెలిపారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆవలంబిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలను, రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు.పులుల సంరక్షణ,అడవుల సంరక్షణ పేరుతో అడవిని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ఆదివాసీలను, ఆదివాసులను అడవులకు దూరం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికే ఈ రిజర్వ్ ఫారెస్ట్ చేపడుతున్న సందర్భంగా ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ,త్రీ ఫేజ్ కరెంట్, ఇతర సదుపాయాలన్ని ఫారెస్ట్ అధికారులు ఆపేసారు.ఈ జి.ఓ.నెం. 49 ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా ఉన్నందున ఈ జి.ఓ. 49ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములను సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మర్మల శంకర్, కోమిరెల్లి మొండి, నాగమల్లు, పోల్క జయ, పసుల దుర్గక్క, కమల, బుచ్చయ్య, బాయక్క, కవిత లు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన సదస్సు




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హన్మకొండ జిల్లా లోని హసన్ పర్తి మండల కేంద్రం లో ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ హసన్పర్తి మండల కో..ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో మరియు జిల్లా ప్రజా పరిషత్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన హనుమకొండ సఖి వన్ స్టాప్ సెంటర్ సంయుక్త కార్యక్రమం"సురక్షిత మండలం కార్యక్రమం" మరియు బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ ఎం ఎం కో..ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ మాట్లాడుతూ సమస్యలు లేని సురక్షిత మండలంగా తీర్చి దిద్దుటకు బాల్య వివాహాలు లేని, బాల కార్మికులు లేని, సైబర్ నేరాలు లేని అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే బాలల పై లైంగిక వేధింపులు, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్, ట్విట్టర్, స్నాప్ సెట్, ఫోటోస్, వీడియోస్, చాటింగ్ లాంటి వాటికి, క్రమ రవాణా ముఠా దారుల ప్రలోభాలకు గురి కావద్దని అపరిచితులకు ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని విద్యార్థులకు హితోపదేశం చేశారు. సఖి వన్ స్టాప్ కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ మానవ క్రమ రవాణా వివిధ రూపాలుగా రూపాంతరం చెందుతున్నందున దాన్ని అరి కట్టడానికి విద్యార్థులు అప్రమత్తం కావాలని స్త్రీలకు, బాలికలకు, ఏమైనా ప్రమాదం సంభవిస్తే సఖీ వన్ స్టాప్ 181 ఎల్లవేళలా పనిచేస్తుందని చెప్పారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో చైల్డ్ లేబర్ ను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించి యజమానుల పై ఫైన్ లు వేసి పిల్లలను సురక్షిత పాఠశాలలో చేర్చడానికి ప్రయత్నిస ్తున్నట్లు చెప్పారు. అలాగే సమస్యలు లేని పాఠశాలగా" సురక్షిత పాఠశాలలు గా తీర్చి దిద్దుటకు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా, యువజన సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు గ్రామ ప్రజలు, అందరూ ఐక్యమత్యంగా కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి, ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవ సమితి మండల కో..ఆర్డినేటర్ సుదర్శన్, సఖి వన్ స్టాప్ శ్రీదేవి, కేస్ వర్కర్ భారతి, ఉపాధ్యాయులు హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ హాస్పిటల్స్ కు ధీటుగా వైద్యాన్ని అందజేయాలి

## నేదునూరి జ్యోతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉత్పత్తిలో భాగస్వాములై దేశ సంపద సృష్టించే అవకాశం ఉంటుందని అందుకు వైద్యులు మనిషి లోని శారీరక మానసిక రుగ్మతల్ని నిర్మూలించడానికి అహర్నిశలు కృషి చేయడం అభినందనీయమని భారత జాతీయ మహిళా సమఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి తెలిపారు మంగళవారం రోజున డాక్టర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని హనుమకొండ లోని శ్రీ లక్ష్మి హాస్పిటల్ కూరపాటి హాస్పిటల్, కాకతీయ కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, గీతాంజలి కిడ్నీ కేర్ రీఛార్జ్ సెంటర్, అభినయ గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్, అజరా హాస్పిటల్ సందర్శించి డాక్టర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రాధికా, రమేష్, శివ సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ రెడ్డి, సముద్రాల నరేష్, అంజలి, అభినయ్, శ్రీ లక్ష్మి. కె. కుమారస్వామి మాట్లాడుతూ పేద వారికి అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవల్ని అందిస్తున్నామని తెలిపారు నిరుపేదలకు కార్పొరేట్ రీతిలో వైద్యాన్ని తక్కువ ఖర్చుతో నయం చేస్తున్నామన్నారు వైద్యో నారాయణ అని పిలువబడే డాక్టర్స్ అమ్మ జన్మనిస్తే పునర్జన్మ నిచ్చే డాక్టర్స్ ఉండడం అభినందనీయమని నేదునూరి జ్యోతి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ స్కీము డబ్బులు వెంటనే విడుదల చేసి సామాన్య హాస్పిటల్స్ ను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డాక్టర్స్ వృత్తిలో చేరి ప్రజలకు సేవ చేసే భాగ్యం అందుకోవడం అమోఘమైనది అన్నారు. ఈ అభినందన శుభాకాంక్షల కార్యక్రమంలో భారత్ బచావో వరంగల్ జిల్లా చైర్మన్ దొమ్మాటి ప్రవీణ్ కుమార్ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి పాల్గొన్నారు.